నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
ఆదివారం | 12 మే 2024 పేజీలు 8


## శిల్పా రవి కోసం ఎక్కడికైనా వస్తా
## ఐకాన్ స్టార్ అల్లు అర్జున్

6లో


అభిమానులకు అభివాదం చేస్తున్న అల్లు అర్జున్ చిత్రంలో ఎమ్మెల్యే శిల్పా

**ఆదోని, మేజర్ న్యూస్ :** ప్రజలు జగన్‌ను మరోమారు నమ్మితే రాష్ట్రం అధోగతి పాలవుతుందని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా పేర్కొన్నారు. శనివారం ప్రజాగళంలో భాగంగా, జెపీ నడ్డా ఆదోనిలో పర్యటించారు. ఆదోని అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ పార్థసారధి, కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి బస్తిపాటి నాగరాజులను గెలిపించాలంటూ మున్సిపల్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ, దేశంలో వివక్ష లేకుండా సబ్‌కా వికాస్ నినాదంతో ప్రధాని నరేంద్రమోడీ భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా చేయాలనే ఉద్దేశ్యంతో విశేష కృషి చేస్తున్నారన్నారు. దేశంలోని ప్రతి రైతుకు ఏటా పెట్టుబడి సహాయం కింద రూ.6వేలు అందిస్తున్నామన్నారు. రాబోయే ఐదేళ్లలో పండించిన పంట ఉత్పత్తులకు మంచి ధర అందిస్తామని హామీ ఇచ్చారు.

మిగతా 2లో

- ఏపిలో ప్రతి వ్యక్తి మీద రూ.2లక్షల అప్పు
- అవినీతి అంతం కావాలంటే ఎన్డీఏ కూటమికే పట్టం కట్టండి
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

### జగన్‌ను మరోమారు నమ్మితే
## రాష్ట్రం అధోగతి


బహిరంగ సభలో ప్రసంగిస్తున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా



- తొలి సంతకం మెగా డిఎస్సీ పైనే
- సాగునీటి రంగాలు సర్వనాశనం
- విధ్వంస పాలనా! అభివృద్ధి పాలనా!
- పెద్ద సైకో జగన్..చిన్న సైకో నంద్యాల సండే ఎమ్మెల్యే
- క్రమశిక్షణతో పార్టీ కోసం పని చేసే నేత ఫరూక్
- భూమాకు రాజకీయంగా సహకరిస్తా
- ఆకట్టుకున్న భూమి మనదిరా..ఈ జగన్ ఎవడురా పాట
- నంద్యాల ప్రజాగళంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు


ప్రసంగిస్తున్న చంద్రబాబు

2లో

### సీమను
## సస్యశ్యామలం చేస్తా


బహిరంగ సభకు హాజరైన ప్రజలు

## సైలెంట్..సైలెంట్

- జిల్లాలో ముగిసిన ఎన్నికల ప్రచారం
- 48 గంటల పాటు 144 సెక్షన్
- పోలింగ్‌కు ముందే ఓటర్లను ప్రసన్నం
- ఓటర్లకు చేరుతున్న ఓటుకు నోటు
- అధికార ప్రతిపక్షాలు బిజీబిజీ
- బనగానపల్లె టాప్-ఆళ్ళగడ్డ లీస్ట్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు గంటలు దగ్గర పడ్డాయి. జిల్లాలో ఎన్నికల ప్రచారం ముగిసింది. మైక్‌లు మూగబోయాయి. 48 గంటల పాటు 144 సెక్షన్‌అమలులోకి వచ్చింది. ఐదుగురికి మించి ఒకేచోట ఉండకూదని అధికార యంత్రాంగం స్పష్టం చేస్తుంది. అధికార ప్రతిపక్షాలు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడంలో బిజీ అయ్యారు. ఓటర్లకు ఓటుకు నోటు చేరిపోతుంది. జిల్లాలో ఓటుకు నోటులో బనగానపల్లె నియోజకవర్గం ప్రథమస్థానంలో నిలవగా ఆళ్ళగడ్డ చివరి స్థానానికి పరిమితమైంది. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి ప్రచారం హోరెత్తింది.

మిగతా 2లో

నంద్యాల ఎమ్మెల్యే 8లో
### అల్లు అర్జున్ పై కేసు

ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు.. 4లో
### ప్రగతికి మెట్లు

8లో ఆలూరులో
### గెలుపు గుర్రం ఎవరు..?

5లో కనిపించేలా భవనాలు కట్టించి..
### కనిపించని నీటి సమస్యను వదిలేసి..

### ప్రజలందరి ఆశీస్సులతో
## 'బివి'జయం

- ఎమ్మిగనూరుకు రైల్వేలైన్, టెక్స్‌టైల్ పార్క్, ఆర్డీఎస్ ప్రాజెక్టులను సాధించడమే లక్ష్యం
- నాకెవ్వరూ లేరు.. ఎమ్మిగనూరు ప్రజలే నాకు బంధువులు, ఆప్తులు
- నన్ను గెలిపిస్తే.. ఎమ్మిగనూరును అభివృద్ధి చేసి తీరుతా..
- ఎన్డీఏ కూటమి అభ్యర్థి బీవీ జయనాగేశ్వరరెడ్డి

7లో


సభలో మాట్లాడుతున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బివి.జయ నాగేశ్వరరెడ్డి

### నిన్నటితో ముగిసిన
## ఎన్నికల ప్రచారం

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** దాదాపు నెలన్నర రోజులు మండుటెండలు లెక్క చెయ్యకుండా ఎన్నికల ప్రచారంలో బిజిబిజిగా ఉన్న నేతలకు నేటితో ఉపశమనం కలుగుతుంది. మరో ఒక్కరోజులో ఈవిఎంలు మారు మ్రోగనున్నాయి.. జిల్లాలో ఏడు నియోజక వర్గాల్లో ఎన్నికలలో నిలిచిన అభ్యర్థులలో గెలుపుపై ఆందోళన మొదలైంది.. దీంతో నోట్ల కట్టలను ఊరురు చేసర్చేస్తున్నారు.. ఓటుకో వెయ్యి నుండి రెండున్నర వేలకు చేరుతున్నట్లు సమాచారం..కాస్తా ఓటు రేటు పెంచి ఇవ్వడంతో ఓటరు నోట్ల కట్టల దగ్గరకు పరుగులు పెట్టడం

మిగతా 6లో

- ఇక ఓట్లకు నోట్ల కట్టలు అందజేస్తున్న అభ్యర్థులు
- తుంగాతీరం అంతా ఏరులైన మద్యం
- గెలుపు పైనే ధ్యాస.. అభ్యర్థుల్లో ఆందోళన
- మంత్రాలయంలో వాల్మీకులు జతకట్టేరా..?
- ఆదోనిలో భాజాపా బలం చూపేనా ?
- ఆలూరులో గెలుపెవ్వరిది
- పత్తి 'కొండ' ఎక్కేదెవ్వరూ ?
- కోడుమూరు బొగ్గుల గట్టేకేనా ?
- చేనేతపురిలో చేనేత బిడ్డకు పట్టం కడతారా ?
- కర్నూలులో బిగ్‌ఫైట్

# సీమను సస్యశ్యామలం చేస్తా

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** గోదావరి నీటిని రాయలసీమకు తీసుకొని వచ్చి సస్యశామలం చేస్తానని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం మెగా డిఎస్సీపైనే పెడతానని మరోసారి స్పష్టం చేశారు. సైకో ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో సాగునీటి రంగాలను సర్వనాశనం చేశారన్నారు. రాష్ట్రంలో విధ్వసం పాలన సాగుతుందని, ఆ పాలన కావాలా అభివృద్ధి పాలన కావాలా అన్నది ప్రజలు నిర్ణయించుకోవాలని కోరారు. తాడేపల్లి ప్యాలెస్‌లో పెద్ద సైకో ఉంటే నంద్యాలలో చిన్న సైకో సండే ఎమ్మెల్యే ఉన్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే భూమాకు రాజకీయంగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు ఆయన నంద్యాలలో ప్రజా గళంలో పాల్గొన్నారు. రాజ్ థియేటర్ బహిరంగ సభలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎండను సైతం లెక్క చేయకుండా ఆడబిడ్డలు, కార్యకర్తలు సభకు వచ్చారు. నంద్యాలకు రాగానే నాకు సెప్టెంబరు 9వ తేదీ గుర్తుకు వస్తుందన్నారు. ఇక్కడ బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ చివరి సమావేశం పెట్టి తెల్లవారితే హైదరాబాద్‌కు వెళ్లాలి ఆ రోజు రాత్రి ఇక్కడే బస చేశానన్నారు. రాత్రి ఎవరో వచ్చి నేనున్న బస్సు తలుపు కొట్టారు. ఎవరో దొంగలు వచ్చారు అని అనుకున్నా కానీ దొంగ పోలీసులు వచ్చారు, నేను మాజీ ముఖ్యమంత్రిని, ఎక్కడికి పారిపోను, నన్ను అరెస్ట్ చేయాలంటే కారణం ఉండాలిగా, నోటీసు ఇవ్వాలి కదా, ఎఫ్ఐఆర్ కాపీ కావాలని అడిగాను. నన్ను బలవంతంగా అరెస్ట్ చేసి అమరావతికి తీసుకెళ్లారన్నారు. ఆరోపణలు చెప్పకుండా అరెస్ట్ చేసే అధికారం పోలీసులకు ఉందా? ఇలా చేయడం అన్యాయం కాదా? తప్పు కాదా? 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేశాను, 15 సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడుగా పని చేశాను. 30 సంవత్సరాలుగా పార్టీ నడిపిస్తున్నాను. దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాను. అలాంటి నన్నే ఆరోపణలు లేకుండా అరెస్ట్ చేశారంటే మీరొక లెక్కనా ఈ సైకో జగన్‌కు అన్నారు. సైకోను వదిలించుకోవడానికి మీరందరూ సిద్ధమా, నన్ను చంపుతానని బెదిరించార న్నారు. ఈ ప్రాణాలు, మీ ఆస్తులు కాపాడటానికి న్యాయ వ్యవస్థను సక్రమంగా నడిపించానన్నారు. తిరుపతి దగ్గర 24 క్లైమర్ మైన్స్ తో నా మీద బ్లాస్ట్ చేస్తే ఆరోజు నన్ను ఆ వెంకటేశ్వర స్వామి కాపాడారన్నారు. నా శ్వాస ఉన్నంత వరకు మీ కోసమే, నా శ్వాస ఉన్నంత వరకు తెలుగు జాత కోసం, మీ బిడ్డల భవిష్యత్తు కోసం, పేదవారి కోసం పని చేస్తానన్నారు. రాష్ట్రంలో ప్రజలకు అభివృద్ధి చేసి సంక్షేమాన్ని అందించాలన్నారు. హైదరాబాద్ అంత అభివృద్ధి చెందడానికి కారణం ఎవరు? ఇప్పుడు అక్కడ ఐటి ఉద్యోగులు ప్రపంచమంతా వెళ్లి ఉద్యోగాలు చేస్తూ సంపాదిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అద్దం లాంటి నేషనల్ రోడ్లు వచ్చాయంటే దానికి కారణం నేనే నని, మీ వాడుతున్న సెల్‌ఫోన్‌లు తీసుకొచ్చాను, సైకో జగన్ తనకు ఫోన్ లేదు, అడ్రస్ లేదని అబద్ధం చెప్తున్నారు. 2014లో ఎన్నో ఇబ్బందులు వచ్చాయని, హైదరాబాద్‌ను అభివృద్ధి చేశా, కానీ ఆ రోజు రాష్ట్రం రెండుగా విడిపోవడంతో చాలా బాధపడ్డానన్నారు. నేను రాష్ట్రాన్ని బాగు చేస్తానని నమ్మకం, పట్టదల ఉన్నాయన్నారు. రాజధాని లేని రాష్ట్రానికి రాజధానిగా అమరావతిని ప్లాన్ చేశానని, హైదరాబాద్ కంటే గొప్పగా చేయాలని నిర్ణయించుకున్నాను. ఇప్పుడు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారన్నారు. రాజధాని ఏది అంటే మూడు ముక్కల తిక్కలోడు, మూడు రాజధానులు అంటూ నాటకాలు ఆడుతున్నారు. జగన్ విశాఖలో ప్రమాణస్వీకారం చేస్తారంట, ఇడుపులపాయలో తన తండ్రి సమాధి పక్కన చేయమనండి, మనకు రాజధాని లేకుండా నాశనం చేశారు. గొప్ప రాజధానిని నిర్మించి పోలవరాన్ని 72 శాతం పూర్తి చేసి పోలవరం నీరు , గోదావరి నీరు రాయలసీమకు తెచ్చి బాణకచెర్లకు అందించాలని అనుకున్నా. కానీ జగన్ పోలవరాన్ని గోదావరిలో ముంచేశారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని పుంతలు తొక్కించానన్నారు. నంద్యాలకు బై ఎలెక్షన్‌లకు వచ్చి రోడ్లు వెడల్పు చేస్తానని చెప్పాను, చేసి చూపించానని, 14,500 టిడ్‌కో ఇళ్లు కట్టించానన్నారు. 5 సంవత్సరాలు అయినా నేను కట్టిన ఇళ్లకు సైకో రంగులు వేసుకున్నారు కానీ ఇళ్లులు ఇవ్వలేదన్నారు. విద్యుత్ స్తంభాలు, స్మశానాలను సైతం వదలకుండా రంగుల పిచ్చోడు వైసీపీ రంగులు వేసుకుని మొత్తం మార్చేశానని చెప్తున్నార న్నారు. నంద్యాల అభివృద్ధి కావాలంటే అది టీడీపీతోనే జరుగుతుందన్నారు. రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాను. ప్రత్యక్షంగా, పరోక్షంగా 10 లక్షల ఉద్యోగాలు కల్పించానన్నారు. రెండంకెల అభివృద్ధి చేశా, ఆదాయం పెంచి సంక్షేమ కార్యక్రమాలు చేశానన్నారు. దేశంలో అగ్రస్థానంలో ఉన్న మూడు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌ను నిలిపే బాధ్యత నాదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో బాదుడే బాదుడన్నారు. శుక్రవారం వస్తే చాలు పోలీసులు గోడలు దూకుతారు, మరో వైపు వైసీపీ నాయకులు ప్రొక్లైన్లు తీసుకొస్తారు, ఎవరు ఎదురు మాట్లాడితే వారి ఇళ్లు కూలుస్తారు, వీరికి కూల్చడం తెలుసు గానీ కట్టడం తెలీయదన్నారు. జగన్ అధికారం చేపట్టిన వెంటనే విధ్వంసం మొదలైందన్నారు. మా ఇంటి పక్కనున్న ప్రజా వేదిక కూల్చివేతతోనే సైకో జగన్ రెడ్డి దేనిని వదిలిపెట్టకుండా కూల్చి వేస్తూ వస్తున్నారన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత సాగునీటి రంగాన్ని సర్వనాశనం చేశారన్నారు. సాగునీటి ప్రాజెక్టుల గురించి ప్రజంటేషన్ నిర్వహించి నందికొట్కూరు, శ్రీశైలం దగ్గర ప్రారంభించి 10 రోజుల్లో రాష్ట్రమంతా తిరిగానన్నారు. రాయలసీమ ద్రోహి జగన్‌రెడ్డి అని అన్నారు. ఒక్క ప్రాజెక్టు సైతం పూర్తి చేయలేద న్నారు. 2019 ఎన్నికల్లో 52 సీట్లకు 42 గెలిపించారు. కులం పేరు, మతం పేరు చెప్పి ఓట్లు వేయించుకుని మిమ్మల్ని గోదావరిలో ముంచేసాడన్నారు. నేను రాయలసీమ బిడ్డనే, ఈ గడ్డపైనే పుట్టాను. మీ అందరి అభిమానంతో రాజకీయాల్లోకి దూసుకెళ్తూ అందరి దగ్గర గౌరవాన్ని సంపాదించాను. మీకు విధ్వంస పాలన కావాలా? అభివృద్ధి పాలన కావాలా? అభివృద్ధి పాలన కావాలా? సంక్షేమ పాలన కావాలా? మీ బిడ్డలకు ఉద్యోగాలు కావాలా? గంజాయి, డ్రగ్స్ కావాలా? నడిపించే నాయకుడు కావాలా? నరరూప రాక్షసులు కావాలా? విలువ ఇచ్చే ముఖ్యమంత్రి కావాలా? సైకో ముఖ్యమంత్రి కావాలా? ఆస్తులకు రక్షణ కావాలా? ల్యాండ్ గ్రాఫింగ్ కావాలా? నడుములు విరిచే దారుణమైన రోడ్లు కావాలా? రహదారి భద్రత కావాలా? రూ.10 ఇచ్చి రూ.100 కొట్టేసే వారు కావాలా? మీ ఖర్చు తగ్గించి ఆదాయాన్ని పెంచే నాయకుడుకావాలా? నాణ్యత లేని మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారున్నారు. గతంలో రూ.40 ఉన్న క్వార్టర్ మద్యం నేడు రూ.200లు అయిందని, అది జె ట్యాక్స్‌తో, జె బ్రాండ్ మద్యం. అధికారంలోకి వచ్చిన తరువాత నాణ్యత లేని జె బ్రాండ్‌లను రద్దు చేసి మీ ఆరోగ్యాలను కాపాడతాను. ధరలను నియంత్రిస్తాను. విద్యుత్ బిల్లు నియంత్రణ కావాలా? షాప్‌కు వచ్చే విద్యుత్ బిల్లులు కావాలా? గతంలో రూ.200లుతో నాణ్యమైన విద్యుత్ ఉంటే ఇప్పుడు రూ.1000లకు పెంచారు. ఉచిత ఇసుక కావాలా? ఇసుక మాఫియా కావాలా? ఈసారి ఎన్నికల్లో ఎక్కడైనా ఫ్యాన్ తిరిగితే ఆ ప్రాంతానికి మళ్లీ కష్టాలేన న్నారు. మీ బాబాయిని చంపింది ఎవరో నిజం చెప్పాలి. మీ చెల్లెలు, నేను, ప్రజలు అడుగుతు న్నారు. సమాధానం చెప్పగలవా? కోడి కత్తి డ్రామా, గులకరాయి డ్రామాలు ప్రజలకు వద్దన్నారు. జగన్‌కు ఓటు వేస్తే పథకాలకు కొనసాగింపు లేదంటే పథకాలు ముగింపు అని చెప్పారని అన్నారు. నేను పేదవారి వైపు ఉంటాను. సంక్షేమంను అభివృద్ధి చేస్తానన్నా రు. నా మిత్రుడు పవన్ కళ్యాణ్ సినీ రంగం లోనే కాదు రాజకీయ రంగంలోనూ నిజమైన హీరో అన్నారు. ప్రజల కోసం పని చేసే వ్యక్తి అన్నారు. జనసేన జెండాలు పట్టుకుని అల్లు అర్జున్ వస్తే తప్పుడు రాజకీయాలు, స్వార్ధ రాజకీయాలు చేశారు. వైసీపీ వారంతా చెత్త రాజకీయాలు చేస్తున్నారు. పెద్ద సైకో తాడేపల్లి ప్యాలెస్‌లో ఉంటే చిన్న సైకో నంద్యాలలో ఉన్నారు. అతనే సండే ఎమ్మెల్యే, సండే మాత్రమే వస్తారు. అతన్ని శాశ్వతంగా ఇంటికి పంపి ద్దామన్నారు. మైనార్టిల సంక్షేమం కోసం మైనార్టిలు ఎక్కువగా ఉండే నంద్యాల, కర్నూలు, హైదరాబాద్‌లలో ఉర్దూ యూనివర్సిటీలు కట్టించాను. దుల్హన్ పథకం అమలుతో పాటు ఇమామ్, మౌజమ్‌లకు రూ.5 వేలు ఇచ్చాను. వైసీపీ నాయకులు ఎన్ఆర్‌సి గురించి, సిఏ గురించి మాట్లాడుతున్నారన్నారు. పార్లమెంట్‌లో దొంగ ఓట్లు వేసి ఎవరు పాస్ చేశారన్నారు. ఢిల్లీలో నీచమైన రాజకీయాలు చేసి గల్లీకి వచ్చి ఇతరులపై నిందలు వేస్తున్నారన్నారు. 2014లో 4 శాతం రిజర్వేషన్ కాపాడాను, మన ప్రభుత్వం వచ్చిన తరువాత 4 శాతం రిజర్వేషన్ కల్పిస్తానన్నారు. హజ్ యాత్రకు వెళ్లే వారికి రూ.లక్ష, ఇమామ్‌లకు, మౌజామ్ లకు నెలకు రూ.10 వేలు, క్వాజీలను గుర్తించే బాధ్యత టీడీపీదే అన్నారు. ముస్లింలు టీడీపీకి ఓట్లు వేయాలని అన్నారు. దళితులకు ఏ,బి, సి,డి క్యాటగిరీలు పెట్టి న్యాయం చేస్తానన్నారు. బిసి డిక్లరేషన్ ఇస్తాను. నేను అబ్దుల్ కలాంను ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా చేస్తే జగన్ రెడ్డి అబ్దుల్ సలీంను వేధించి కుటుంబ సభ్యులతో సహా చనిపోయేలా చేశారన్నారు. ఎన్నికల్లో క్రమశిక్షణతో ఉండి పార్టీ కోసం పని చేసే టీడీపీ అభ్యర్థి ఫరూక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నా హాయాంలో నంద్యాలను ఎంతో అభివృద్ధి చేశానన్నారు. 20 ఏళ్ళుగా నంద్యాల అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరి, టీడీపీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, వెదుర్ల రామచంద్రరావు, తాతిరెడ్డి తులసిరెడ్డి, ఎవిఆర్ ప్రసాద్, ఫిరోజ్, ఫయాజ్, ఫాజిల్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.


చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న ఇరిగెల, భూమా


మాట్లాడుతున్న బైరెడ్డి శబరి


మాట్లాడుతున్న ఫరూక్

# జగన్‌ను మరోమారు నమ్మితే రాష్ట్రం అధోగతి

(మొదటి పేజీ తరువాయి)



దేశంలోని ప్రతి పేదవాడికి నివాస గృహాలు అందించాలన్న ఉద్దేశ్యంతో ఏడు కోట్ల గృహాలను పూర్తి చేసి ప్రజలకు కేంద్రం అందిస్తే, ఏపిలో 21లక్షల ఇళ్లు మంజూరు చేస్తే అవి కూడ పూర్తి చేయలేదన్నారు. సంక్షేమ పథకాలను నేరుగా డెబిట్ ద్వారా అందిస్తామని చేబుతున్న సీఎం ఉత్తుత్తి బటన్ నొక్కుతున్నారని హెద్దేవా చేశారు. దేశంలోని అక్కాచెల్లెమ్మలకు ఉజ్వల పథకం ద్వారా 11 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా అందించామన్నారు. గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని, తగ్గించి ప్రతి ఒక్కరికి అందుబాటులో తెస్తామన్నారు. మహిళ స్వయం సహాయక గ్రూపులను బలోపేతం చేసి వారిని లక్షాధికారులను చేస్తామన్నారు. రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెరిగి పోతున్నాయని, సౌర కరెంట్ ఉత్పత్తిని పెంచి నిరుపేదలైన వారిని ఉచితంగా విద్యుత్ ఇచ్చే విధంగా ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ఆరోగ్యవంతమైన దేశంగా తీర్చిదిద్దేందుకు ఆయూష్మాన్ భారత్ కింద 5కోట్ల మందికి ఆయుష్మాన్ కార్డులను అందించామన్నారు. ఏటా కార్పొరేట్ ఆసుప్రతుల్లో రూ.5లక్షల వరకు ఉచితంగా వైద్యం పొందే సౌకర్యాన్ని కల్పించిన ఘనత నరేంద్రమోడీదేనన్నారు. జగన్ ఏపి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రగా చేశారని ఆరోపించారు. రాష్ట్టంలోని ప్రతి వ్యక్తి రూ రెండున్నర లక్షల అప్పు తలపై మోపారన్నారు. రాష్ట్రంలో కాకినాడ, అమరావతి, వైజాగ్ స్మార్ట్ సిటిలుగా అభివృద్ధి చేశామని, చెన్నై, బెంగుళూరు, హైద్రాబాదు వంటి కారిడార్లను నిర్మించి 4వేల కి.మీ. జాతీయ రహదారులను విస్తరించామన్నారు. రైల్వేస్టేషన్లను విద్యుద్దీకరించామని, ప్రతి గ్రామానికి ఇంటర్నేట్‌ను అభివృద్ధి చేస్తామని. తాము హామీ ఇస్తున్నామని, కర్నూలును అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటున్నాని, జగన్‌ను నమ్మి మోసపోవద్దని విజ్ఞాప్తి చేశారు. కూటమి అభ్యర్థులను గెలిపిస్తే పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత తమదేనన్నారు. దేశాన్ని మోడీ అభివృద్ధి చేస్తుంటే రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం లిక్కర్ మాఫీయా, భూ మాఫీయా, ఇసుక మాఫీయా చేస్తున్నాడా...?లేదా..? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు, ఆదోని అభ్యర్థి డాక్టర్ పార్థసారధి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, జనసేన నాయకులు మల్లప్ప, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్థన్‌రెడ్డి, ఎమ్మెల్సి బి.టి. నాయడు, అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, దేవేంద్రప్ప, విట్టారమేష్, చంద్రమౌళి, నాగరాజు గౌడ్, ప్రకాష్‌జైన్, శ్రీనివాసాచారి, శ్రీకాంత్‌రెడ్డి, గుడిసె కృష్ణమ్మ, భాస్కర్‌రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, సాయి, టీడీపీ నాయకులు బుద్దారెడ్డి, తిమ్మప్ప, అప్సర్ బాష, బోయ నీలకంఠప్ప, జనసేన నాయకులు రేణువర్మ, రాజశేఖర్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# సైలెంట్.. సైలెంట్

(మొదటి పేజీ తరువాయి)

దేశ వ్యాప్తంగా నాల్గవ విడతలో తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. అధికార ప్రతిపక్షాలకు ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారడంతో వ్యూహ ప్రతి వ్యూహాలను రచిస్తున్నారు. గెలుపు కోసం ఏ చిన్న అవకాశాన్ని వదులుకోవడం లేదు. ప్రచారం చివరిరోజు నంద్యాల జిల్లా కేంద్రంలో చంద్రబాబు పర్యటించారు. అలాగే నంద్యాల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి ఇంటికి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ వచ్చారు. శనివారం నంద్యాలలో ప్రముఖులైన ఇద్దరు రాకతో సందడి సందడిగా కనిపించింది. ప్రచారం ముగియడంతో జిల్లాలో నిశ్శబ్ద వాతావరణం కనిపిస్తుంది. ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు ప్రధాన పార్టీలు అస్త్ర శస్త్రాలను సిద్ధం చేస్తున్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో అధికార ప్రతిపక్షాలు ఓటుకు రూ. 2 వేలు , బనగానపల్లెలో గ్రామాల్లో ఓటుకు రూ. 2 వేలు, మండల కేంద్రాలతోపాటు నియోజకవర్గ కేంద్రంలో రూ. 3 వేలు, నందికొట్కూరులో తెదేపా రూ. 1000, వైసీపీ రూ. 1500, డోన్‌లో వైసీపీ రూ. 1500లు, టీడీపీ రూ.1000, ఆళ్ళగడ్డ, పాణ్యం నియోజకవర్గాల్లో ఇరుపార్టీలు రూ.1000, ఆత్మకూరులో టీడీపీ రూ.1000, వైసీపీ రూ. 2000 చొప్పున ఓటర్లకు అందిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో ఎన్నడు లేని విధంగా నంద్యాలలో అధికార పార్టీ మూడు రోజుల ముందే ఓటుకు నోటును ఓటర్లకు చేర్చింది. గత మూడు రోజుల నుంచి టీడీపీ ఓటుకు నోటును చేర్చేందుకు ఆపసోపాలు పడుతుంది. అధికార పార్టీకి వాలంటీర్ వ్యవస్థ కలసి వచ్చిన అంశంగా మారింది. ఎన్నికలకు ముందు వాలంటీర్లు రాజీనామ చేసి ప్రత్యక్ష ఎన్నికల్లో భాగస్వామ్యం అయ్యారు. ఒక్కొక్క నియోజకవర్గంలో రూ. కోట్లు పంపిణీ చేశారు. జిల్లా కాని వారు జిల్లాను వదలి పెట్టాలని అధికార యంత్రాంగం ఆదేశాలు జారీ చేసింది. మద్యం దుకాణాలు, వైన్ షాప్‌లు, బార్లను, రెస్టారెంట్లను మూసి వేశారు. సభలు, రోడ్ షోలు, సోషల్ మీడియా ప్రచారాలను నిలిపి వేయాలని అధికార యంత్రాంగం స్పష్టం చేస్తోంది. ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే ఆర్‌పి యాక్ట్ 1951 ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరిస్తుంది. పోలింగ్ వరకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

# సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్నది చంద్రబాబు

### – చంద్రబాబు వస్తే సంక్షేమ పథకాలు బంద్
### – వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవమ్మ


రోడ్‌షోలో మాట్లాడుతున్న కంగాటి శ్రీదేవమ్మ

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పేద ప్రజల నోటికాడ ముద్ద లాగేసిన చంద్రబాబునాయుడు రేపు పేదలకు మేలు చేస్తాడంటే నమ్మదామా? అని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవమ్మ అన్నారు. శనివారం మండలంలోని జొన్నగిరి గ్రామంలో వైసీపీ కార్యకర్తలు నిర్వహించిన రోడ్‌షోలో ఆమె పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలను నిసిగ్గుగా అడ్డుకున్నారన్నారు. పేదలపై ఆయన చేస్తున్న అరాచకం ఇంతా అంతా కాదన్నారు. చంద్రబాబు అవ్వ,తాతల ఉరుసు పోసుకున్నారన్నారు. రైతులకు క్రమం తప్పకుండా ఇస్తున్న సబ్సిడీ పథకాన్ని చంద్రబాబు అడ్డుకొని రైతు ద్రోహిగా మారారన్నారు. పేదరికం ప్రతిపాదికన ముస్లింలకు అందుతున్న 4శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తామన్న వారితో జతకట్టిన చంద్రబాబు ముస్లిం ద్రోహి అన్నారు. పేద చిన్నారులకు ఇంగ్లీష్ మీడియం చదువులు వద్దని కోర్టుకెక్కి అడ్డుకున్న పాపం చంద్రబాబుది అన్నారు. ప్రజలు ఆలోచించి ఈ ఎన్నికల్లో ఓట్లు వేయాలన్నారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిన జగన్‌ను ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎర్రనాగప్ప, రఘు, సోమశేఖర్‌రెడ్డి, పక్కీరప్ప, వరప్ప, దివాకర్, మనకింద సుదర్శన్, జడ్పీటీసీ పులికొండ నాయక్, సీనియర్ వైసీపీ నాయకులు రామచంద్రరెడ్డి, జగనాథ్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, జిట్ట నగేష్‌యాదవ్, ఆర్.హనుమంతు, నాగభూషణ్‌రెడ్డి, కొట్టాల వెంకటరాముడు, రంగనాథ్‌రెడ్డి, వడ్డే వెంకటరాముడు, రాంపురం గోవిందరాజులు, బీమనాయక్ పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు


వీల్ ఛైర్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో విజయరావు

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :** సాధారణ ఎన్నికలలో భాగంగా రేపు జరుగబోయే ఓటింగ్ కార్యక్రమానికి పోలింగ్ కేంద్రాలలో పూర్తిస్థాయిలో మౌలికవసతులు ఏర్పాట్లు చేసినట్లు ఎంసీసీ అధికారి ఎంపీడీవో విజయరావు తెలిపారు. మండలంలోని జి.లింగాపురం, జ్ఞానాపురం, నారాయణపురం గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను వారు తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలో నీటి వసతి, విద్యుత్, టాయిలెట్స్ వసతులతో పాటు పోలింగ్‌కు సంబంధించిన అన్ని రకాల వసతులపై పంచాయతీ కార్యదుర్శులతో ఆరా తీశారు. ఎటువంటి అసౌకర్యాలు లేకుండా వసతులు కల్పించాలని సిబ్బందికి సూచనలు చేశారు. మండలంలోని ఓట్ల వినియోగం కోసం వచ్చే వారికి మండల వ్యాప్తంగా 25 సెంటర్లలో 25 వీల్ ఛైర్లను ఏర్పాటు చేశామన్నారు. వాటిని శనివారం సాయంత్రం ఆయా పోలింగ్ కేంద్రాల వద్దకు తరలించినట్లు వారు తెలిపారు.

### నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డికి

# ఎందుకు ఓటు వేయాలి!

### – నంద్యాల ప్రజలపై శిల్పా కుటుంబానిది కపట ప్రేమ
### – ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డికి ఎందుకు ఓటు వేయాలని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ ప్రశ్నించారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ నంద్యాల ప్రజలపై శిల్పా కుటుంబానికి కపట ప్రేమ ఉందని ఆరోపించారు. ఇది అభివృద్ధి కాదా! అని మాట్లాడుతున్న నందమూరి నగర్ బ్రిడ్జి టీడీపీ ప్రభుత్వంలో మొదలు పెడితే అది ఐదేళ్లు అయినా పూర్తి కాలేదన్నారు. ఇదా అభివృద్ధి అంటే అన్నారు. నాణ్యత లేని రోడ్లు వేసి ఏడాది తిరుగకుండా రోడ్లు అన్ని పాడవుతుంటే ఇదా అభివృద్ధి అంటే అన్నారు. నంద్యాల పట్టణంలో డ్రైనేజీలు లేకుండా ఎన్నో ప్రాంతాలు ఉన్నాయని, 5 సంవత్సరాల పాలనలో ఏ మాత్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. మీ హయాంలో కానీ మీ తండ్రి హయాంలో కానీ ఒక్క రోడ్డు వెడల్పు చేయలేక పోయారన్నారు. మీరు అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే విడ్డూరంగా ఉందన్నారు. నంద్యాలలో రోడ్లు అత్యద్భుతంగా ఉండటానికి కారణం టీడీపీ అన్నారు. శిల్పా సహకార్ ద్వారా పది శాతం రాయితీ ఇచ్చినట్లు చేసి ప్రజలకు సేవ చేస్తున్నట్లు నటిస్తూ తక్కువ ధరలకు రూమ్‌లు తీసుకుని లాభాలు ఆర్జిస్తున్నారన్నారు. నంద్యాలలో ఆర్యవైశ్యులు, ఎందరో వ్యాపారస్తులు పది శాతం రాయితీ ఇస్తున్నారన్నారు. మోసం చేసే మీరు గొప్పనా! అని ప్రశ్నించారు. లాభాలు ఆర్జించకుండా వ్యాపారం చేసే వ్యాపారస్తులు గొప్పనా! పచ్చని పంట పొలాల్లో, పరిశోధనలు చేసే ప్రాంతాన్ని మీ స్థలాల అభివృద్ధి కోసం మెడికల్ కళాశాల కట్టి జనాలను మోసం చేయడం ఇదా అభివృద్ధి అంటే అన్నారు. ఎమ్మెల్యే అయి ఉండి కార్యకర్తలకు అందుబాటులో లేకుండా ఉదయం 10:30 నుంచి ప్రజలను ఎదురుచూసేలా చేస్తున్న మీరు ఎమ్మెల్యే ఎలా అవుతారన్నారు. కార్యకర్తలు అత్యవసరమై ఫోన్‌లు చేస్తే ఫోన్‌లు ఎత్తకుండా, వారి పనులు చేయకుండా నంద్యాలకు నేను అండా, దండా అని మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందన్నారు. కార్యకర్తలు వచ్చి ఏదైనా అవసరం కోసం ఫోన్ చేయమంటే వారి ముందు ఫోన్ చేయకుండా నాకు మెసేజ్‌లు పెట్టండి నేను మళ్లీ మాట్లాడతా అని చెప్పే మీరు ఎమ్మెల్యేనా అని ప్రశ్నించారు. మీరు హైదరాబాద్ ఎమ్మెల్యేనా లేక నంద్యాల ఎమ్మెల్యేనా అని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. తండ్రి దగ్గరికి పోతే కొడుకు వద్దకు వెళ్లమని, కొడుకు వద్దకు పోతే తండ్రి వద్దకు వెళ్లమని ఇలా చెప్పి ఎంత మందిని మోసం చేస్తున్నారన్నారు. నంద్యాల ప్రజలు శిల్పా మోహన్‌రెడ్డికి ఎన్నికలు వచ్చినప్పుడే గుర్తుకు వస్తారన్నారు. ఎన్నికలకు మూడు నెలల ముందు నంద్యాలకు వచ్చి ఇంట్లో కూర్చుని ట్రబల్ షూటర్‌లా ఫీల్ అయ్యే రోజులు పోయాయన్నారు. నంద్యాల ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రజలు నిర్ణయం తీసుకోబోతున్నా రన్నారు. ఇవన్నీ గమనించిన నంద్యాల ప్రజలు ఆలోచించి టీడీపీకి ఓటు వేస్తే నేనే స్వయంగా మీ సమస్యలు పరిశీలిస్తానని హామీ ఇచ్చారు.

## బస్సు కింద అసిస్టెంట్ మెకానిక్ మృతి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని కర్నూలు ఆర్టీసీ డిపో–2లో అసిస్టెంట్ మెకానిక్‌గా పనిచేస్తున్న రమేష్(43) అనే వ్యక్తి ఆర్టీసీ కింద పడి శనివారం మృతిచెందాడు. నందికొట్కూరుకు చెందిన రమేష్ అనే కర్నూలు డిపో–2లో అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. మధ్యాహ్నం ఓ బస్సును రిపేరు చేసేందుకు బస్సు కింద జాకీలు పెట్టి రిపేరు చేస్తుండగా ప్రమాదశాత్తు జాకీలు అదుపు తప్పడంతో బస్సు అతనిపై పడింది. దీంతో అతనికి తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారు. ఈ విషయంపై స్థానిక డిపో అధికారులు, రమేష్ అన్న వెంకటనరసింహులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 4వ పట్టణ ఎస్ఐ మోహన్‌కిషోర్‌కుమార్‌రెడ్డి అనుమాదనస్పద మృతికింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నగదు పట్టివేత

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** సాధారణ ఎన్నికల్లో భాగంగా నగరంలో పంపిణీ చేస్తున్న డబ్బును ఫ్లైయింగ్‌స్క్వాడ్ బృందాలు పట్టుకున్నాయి. నగరంలోని రాజీవ్‌నగర్‌లో రూ.80వేలు, లేబర్ కాలనీలో రూ.81వేలు పట్టుకున్నట్లు ఫ్లైయింగ్‌స్క్వాడ్ సభ్యులు శ్రీహరి తెలిపారు. ఆయా కాలనీల్లో టీడీపీ నాయకులు పంపిణీ చేస్తున్న ఈ డబ్బును పట్టుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో రూ.1.62లక్షల నగదు, పంపేట్లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న డబ్బును 4వ పట్టణ సీఐ శంకరయ్యకు అప్పగించగా, ఆ డబ్బుకు ఆయన పంచనామా నిర్వహించి కర్నూలు మున్సిపల్ కమిషనర్‌కు అందించగా ఆయన ట్రెజరీకి అప్పగించారు. ఈ దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ సులేమాన్, ఏఆర్ కానిస్టేబుల్ నరసింహులు, ఫ్లైయింగ్‌స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులతో ఆర్‌వో టెలీకాన్ఫరెన్స్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** మే 13న నిర్వహించబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్‌కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతులపై శనివారం 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి భార్గవతేజ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్, నగర పాలక సెక్రటరీ, ఇంజనీర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, నగర పాలక మేనేజర్, ఎలక్షన్ డీటీ, మ్యాన్‌పవర్, మెటీరియల్, ఈవీఎం మేనేజ్‌మెంట్, రవాణా, ఐటీ బృందాలు, స్పెషలాఫీసర్లతో ఆయన మాట్లాడారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వీల్‌ఛైర్స్, ఓటర్ అసిస్టెన్స్ బూత్, వైద్యశిబిరం, మౌలిక వసతుల ఏర్పాటు, సిబ్బంది రవాణా ఏర్పాటు, పోలీసు బందోబస్తు, పోలింగ్‌కు అవసరమైన మెటీరియల్, పోలింగ్‌స్టేషన్లు, పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో పారిశుధ్య చర్యలు తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు ఇచ్చారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## ట్రాఫిక్ పోలీసులకు వాటర్‌బాటిల్స్, వైట్ హెల్మెట్ పంపిణీ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** వేసవిలో ఉపశమనం కలిగించేందుకు ట్రాఫిక్ పోలీసు సిబ్బంది సంక్షేమమే పరమావధి అని, ట్రాఫిక్ సిబ్బంది ఇబ్బంది పడకూడదని తగిన జాగ్రత్తలు తీసుకుంటూ విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ సూచించారు. శనివారం నగరంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ట్రాఫిక్ విభాగపు పోలీసులకు చలువ అద్దాలు, కూల్ వాటర్ బాటిల్స్, వైట్ హెల్మెట్‌లను జిల్లా ఎస్పీ ఆదేశించారు. వేసవిలో రోడ్లపై గంటల తరబడి ఎండలో విధులు నిర్వహించే ట్రాఫికు పోలీసుల ఆరోగ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించామని, విధుల్లో ఆటంకం లేకుండా అనువుగా ఉండేందుకు చలువ అద్దాలు, కూల్‌వాటర్ బాటిల్స్ అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ గౌతమి, ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

## హాలహర్విలో దొంగలు పడ్డారు.. రెండిళ్లలో చోరీ

**నందవరం, మేజర్‌న్యూస్ :** నందవరం మండలం హాలహర్వి గ్రామంలో శనివారం తెల్లవారుజామున చోరీ జరిగింది.జగన్నాథ్ రెడ్డి ఇంట్లో తాళాలు పగలగొట్టి తొమ్మిది తులాల బంగారం ఏడున్నర లక్షల నగదు దోచుకెళ్లారు. అలాగే హరిజనవాడలో హరిజన జయన్న ఇంట్లో చోరీ చేసి 70000 నగదు తో పాటు 16 తులాల వెండి అపహరించారు.ఈ విషయం తెలుసుకున్న పోలీసులు క్లూస్ టీము డాగ్ స్కవాడ్ గ్రామానికి చేరుకుని గ్రామంలో చోరీ జరిగిన స్థలాలలో పరిశీలనలు జరిపారు. అదేవిధంగా తాళాలు వేసిన మరో మూడు ఇండ్లకు కూడా తాళలు పగలగొట్టి కొంత నగదును బంగారాన్ని దోచుకెళ్ళినట్లు సమాచారం.

### టిడిపి కార్యకర్తలను వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాధవిలత

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను కాటసాని మాధవి లత వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల పరిధిలోని గుట్టపాడు గ్రామానికి చెందిన బీసీ టిడిపి కార్యకర్తలు పెద్ద బండ స్వాములు చిన్న బండ స్వాములను పార్టీలోకి ఆహ్వానించి నాన్న గెలుపు కోసం కృషి చేయాలని వారికి తెలిపారు.ఈ సందర్భంగా వైసీపీ కండువా కప్పుకున్న కార్యకర్తలు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరామని 13న జరగబోయే ఎన్నికల్లో కాటసాని రాంభూపాల్ రెడ్డిని గెలిపించడం కోసం పనిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంతరెడ్డి ఆర్ కే రెడ్డి పెద్దసుంకి రేడ్డి మాసుపేట అక్బర్ వలి తదితరులు పాల్గొన్నారు.

### కార్తీక మాసంను తలపించే

# రాజకీయ ఆత్మీయ సమ్మేళనాలు

### – కుల సంఘాలతో ముగిసిన నేతల మంతనాలు
### – ప్రచారానికి ఫుల్‌స్టాప్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** చరిత్రలో ఎన్నడు లేని విధంగా కుల సంఘాల పాత్ర గత రెండు ఎన్నికల నుంచి రాజకీయ పార్టీలు కుల సంఘాలను సైతం విడదీసి ఒక పార్టీలో ఒక గ్రూపు, ఒక పార్టీలో ఒక గ్రూపులను చీల్చుతూ తమ పబ్బం గడుపుకోవడం మొదలుపెట్టాయి. ఈ ఏడాది 2024 ఎన్నికల్లో ఎన్ని కుల సంఘాలు ఉన్నాయో అన్ని కుల సంఘాలు సైతం రాజకీయ పార్టీలకు మద్దతు పలుకుతూ తమ సంఘాల అభివృద్ధికి తాము పాటు పడుతున్నారు. ఈనెలలో కుల సంఘాలు పోటాపోటీగా రాజకీయ పార్టీలకు వత్తాసు పలుకుతూ ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేశారు. ఐదేళ్ళకు ఒకసారి జరిగే ఎన్నికల్లో ప్రధానంగా కుల సంఘాలే నిలుస్తున్నాయి. కార్తీక మాసంలో మాత్రమే జరిగే కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనాలు కొత్త ఒరవడిని సృష్టించుకుంటూ రాజకీయాల్లో సైతం సమ్మేళనాలు కొనసాగుతున్నాయి. ఆత్మీయ సమ్మేళన పేరుతో ఆ పేరుకే మాయని మచ్చ తెస్తున్నారని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాబోయే కాలంలో కుల సంఘాలు తన్నుకొనే స్థాయికి వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని మరికొందరు పేర్కొంటున్నారు. కుల సంఘాల్లో రాజకీయ చిచ్చు మొదలైందని ఇది ఎంతవరకు కొనసాగుతుందో తెలియదని పలువురు పేర్కొంటున్నారు. తమ కుల సంఘాల అభివృద్ధికి ఆయా కుల సంఘాల పెద్దల నేతృత్వంలో భారీ ఎత్తున ఫంక్షన్ హాళ్ళల్లో ఏర్పాటు ఈ పార్టీకి ఓటు వేయండి అంటూ సమావేశాలు ఏర్పాటు చేయడం చూస్తుంటే కుల సంఘాల పాత్ర రాజకీయాల్లో మొదటి స్థానంలో నిలుస్తున్నాయనడంలో అతిశయోక్తి లేదు. కార్తీక మాసంలో వనభోజనాలు ఏర్పాటు చేసుకునే ఆత్మీయ సమ్మేళనం...ఇప్పుడు రాజకీయ కలుషితం కావడంతో ఆత్మీయ సమ్మేళనాలు కుమ్ములాడుకొనే స్థాయికి వెళతాయోమోనని పలువురు చర్చించుకుంటున్నారు. రాజకీయ పార్టీలు ఎక్కువగా ఒక సామాజిక వర్గానికే అధిక ప్రాధాన్యం ఇస్తుండడంతో కొన్ని కుల సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అన్ని కుల సంఘాలు కలిస్తే ఆ సామాజిక వర్గం తక్కువే అవుతారని పలువురు పేర్కొంటున్నారు. కుల సంఘాల్లోను ఒక గ్రూపు ఒక పార్టీవైపు, ఒక గ్రూపు ఒక పార్టీవైపు ఉంటూ ఎవరికి వారు తమ ప్రణాళికలు చేసుకుంటున్నారు. ఆర్యవైశ్యులు, గౌడ కులస్తులు, బలిజలు, పద్మశాలీల, వీరశైవులతో పాటు మరికొన్ని కుల సంఘాలు ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేసి భోజనాలను ఏర్పాటు చేసుకున్నారు. ఆయా కుల సంఘాలు తమ సంఘం అభివృద్ధి కొరకు ఆయా పార్టీల గెలుపు కోసం కృషి చేస్తున్నారు. శనివారం సాయంత్రం ప్రచారానికి, ఆత్మీయ సమ్మేళనాలకు తెరపడింది. సోమవారం 13వ తేదీ పోలింగ్ జరుగుతుండడంతో ఏ కుల సంఘాలు ఏ పార్టీకి ఎక్కువగా మద్దతు ఇచ్చాయో ఒక అంచనా వ స్తుంది. జూన్ 4వ తేదీ ఎన్నికల ఫలితాలతో ఎవరు ఏ కుల సంఘం ఎక్కువగా ఏ పార్టీని ఆదరించారో తెలుస్తుంది.

సూర్య

ఆదివారం | 12 మే 2024

# ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు.. ప్రగతికి మెట్లు

**ఆడబిడ్డగా ఆదరించి గెలిపించండి – ఎమ్మిగనూరు అభివృద్ధికై పాటుపడతా**

ప్రతి సమస్యకు పరిష్కారం నా బాధ్యత – పట్టణ వీధుల్లో బుట్టా రోడ్డుషో.. ప్రజలకు అభివాదం



**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వెయ్యండి ప్రగతికి మెట్లు మార్గం ఏర్పడుతుంది.. ఎమ్మిగనూరు ఆడబిడ్డగా దీవించండి.. మీ దీవెనలు వృదా కానివ్వను.. మీ ఆడబిడ్డగా అభివృద్ధిని చూపుతూ సమస్యలకు పరిష్కారం నాబాద్యతగా తీసుకుంటా అని ఎమ్మిగనూరు వైకాపా అభ్యర్థి బుట్టా రేణుక పేర్కోన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో ఎన్నికల ప్రచారంలో చివరి రోజులో బాగంగా శనివారం ప్రతివీదిలో రోడ్డుషో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో మన ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేవవరెడ్డి వ్యాపారులకు ఎలాంటి అండదండలు అందించారో అదే దారిలో తోడుగా ఉంటానన్నారు. మీ తోబుట్టవు అనుకుని ఎమ్మిగనూరు ప్రజలు 13తేదిన ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగనన్నకు కానుకగా అందించాలని పిలుపునిచ్చారు. ప్రతి వీదిలో తిరిగా.. ప్రతి సమస్యను గమనించా వాటి పరిష్కార మార్గమే నాకున్న లక్ష్యం అన్నారు. పేద కుటుంబాలను ఆదుకునేందుకు తన వంతు కృషి చేయ్యడం జరుగుతుందన్నారు. ఇక చంద్రబాబు పనిగట్లుకుని ప్రజలకు మేలు చే సిన సంక్షేమ పథకాలతో పాటు రైతులకు భూ సమస్యల పరిష్కారం చూపే దిశగా అడుగులు వేయడం కూడా తప్పుగా ప్రచారం చెయ్యడం దారుణంగా ఉందన్నారు. జగనన్న సంక్షేమం అందిస్తే రాష్ట్రం అప్పులు పాలు అవుతుంది అనే అదే బాబు నేడు జగనన్న సంక్షేమ పథకాల బాట పట్టడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు 14 ఏళ్ళు పాలన చేసి ఏరోజు పేదల గురించి ఆలోచించలేదన్నారు. అలాంటి బాబు జతకట్టిన కూటమి అభ్యర్థిని ఓడించడం మీ ముందున్న కర్తవ్యం అన్నారు. గెలిచిన తర్వాత చేనేతలను విస్మరిస్తున్న తెలుగుదేశం నాయకులు ఈ ఎన్నికల్లో తగిన బుద్దిచెప్పి పంపాలన్నారు. ఈకార్యక్రమంలో వైకాపా నేతలు, కౌన్సిలర్లు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## నాన్నను గెలిపించండి : మాధవి లత



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** 13వ తేదీ జరిగే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి నాన్నను గెలిపించండి అని కాటసాని మాధవి లత ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారాలు శనివారం చివరి రోజు కావడంతో మండల పరిధిలోని గుట్టపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గుట్టపాడు వైసిపి నాయకుడు లక్ష్మీకాంతారెడ్డి మరియు కార్యకర్తల ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కాటసాని మాధవి లత పాల్గొన్నారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాను అందజేయడం జరిగిందని, మైనార్టీలు తెలుగుదేశానికి ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లేనని ముస్లిం రిజర్వేషన్లకు గ్యారెంటీ ఉండదని గ్రామంలో వైసిపి ప్రభుత్వం లో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి నాన్నను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై సుంకి రెడ్డి ఉప సర్పంచ్ మహబూబ్ బాషా మైనార్టీ యువ నాయకుడు ఎస్ అక్బర్ వలీ సంగిరెడ్డి పెద్దయ్యపురెడ్డి ఎస్ రామకృష్ణారెడ్డి వడ్డే శంకరయ్య గడ్డం శ్రీనివాసులు రెడ్డి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**ఉపాధి వేతనాన్ని రూ.400 పెంచుతాం**

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పతకం అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని ఆలూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆరకట్ల నవీన్ కిషోర్ అన్నారు. శనివారం ఆలూరు నియోజకవర్గంలో వారు జిల్లా అధ్యక్ష,కార్యదర్శిలు బాబురావు, లక్ష్మినారాయణలతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు 2లక్షల రుణమాఫి కావాలన్నా ఏపికి ప్రత్యేక హోదా కావాలన్నా దేశంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రతి మహిలకు ఏడాదికి లక్ష రూపాయలు అందిస్తామని అంగన్‌వాడి,మద్యాహ్న భోజనకార్మికుల జీతాలు కేంద్రం ద్వారా రెట్టింపు చేస్తామని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని ఎస్సీ,బిసి,ఎస్టీ సబ్ ప్లాన్ నిదులను మింగి ధనికులైన అదాని,అంబానీలకు అందిస్తున్నారని అన్నారు. జిల్లాలో ఎంపి అభ్యర్థి అయిన లక్కి టూ రాం పుల్లయ్య యాదవ్‌ను,ఎంఎల్ఏ అభ్యర్థి అయిన నవీన్ కిషోర్‌ను అత్యధిక మెజారిటితో గెలిపించాలని వారు కోరారు. రైతుల బాగుకోసం స్వామినాథన్ కమీషన్ అమలు చేస్తామని ప్రత్యేక హోదా విభజన హామీలు,రాజధాని అన్ని అమలవుతాయన్నారు. జిల్లాలో ఉన్న ముస్లిం, ఎస్సీ ,బిసి సోదరులు టిడిపి, వైసిపిని వీడి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని పశ్చిమ ప్రాంతమైన కర్నూలు జిల్లాకు వేదావతి, గుండ్రేవుల,నగరడోణ రిజర్వాయర్‌లతో పాటు హంద్రీనీవా నుండి దేవనకొండ మండలాన్ని సస్య శ్యామలం చేస్తామన్నారు. ఉపాధి కూలీలకు పని దినాలు పెంచి వేతనాలను 200 నుండి 400 కు పెంచుతామన్నారు. వికలాంగులకు 5వేలు,వృద్దులకు 4వేలు పెన్షన్ అందిస్తామని ఇల్లు లేనవారికి 5లక్షలతో ఇంటినిర్మాణంకు అందిస్తామన్నారు. కావున ఆలూరు కాంగ్రెస్ అభ్యర్థి అయిన నవీన్ కిషోర్‌ను అత్యధిక మెజారిటితో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మన్న, సంపత్,వినోద్,ఈరన్న, వామపక్ష నాయకులు హనుమంతు, నారాయణస్వామి, సాకిర్, వెంకటేష్ లు పాల్గొన్నారు.



ప్రచారంలో ఆరకట్ల నవీన్ కిషోర్‌ను సన్మానిస్తున్న వామపక్ష నాయకులు

## కదిలివచ్చిన కంగాటి సైన్యం

**భారీ స్థాయిలో కంగాటి శ్రీదేవమ్మకు ఘన స్వాగతం**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ :** 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరిరోజు శనివారం వెల్దుర్తిలో వైయస్‌ఆర్‌పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు వెల్దుర్తి మండలంలోని కంగాటి సైన్యం కదిలివచ్చింది. అధిక సంఖ్యలో వాహనాలతో తరలివచ్చిన వైకాపా నాయకులు, కార్యకర్తలు పట్టణంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించారు. వైకాపా జెండాలను చేతబూని, ఎండను సైతం లెక్కచేయకుండా వైకాపా సైన్యం కదంతొక్కారు. పట్టణంలోని వైకాపా పార్టీ కార్యాలయం నుండి కొత్తబస్టాండ్ మీదుగా భారీ సంఖ్యలో పాతబస్టాండ్‌లోని ఏర్పాటు చేసిన బహిరంగ సభకు మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి, సచివాలయాలు, గృహసారథుల కన్వీనర్ దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి, పత్తికొండ నియోజకవర్గం యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డిలతో చేరుకున్నారు. సభకు కంగాటి శ్రీదేవమ్మ చేరుకోగానే వైకాపా నాయకులు క్రేన్ ద్వారా ఏర్పాటు చేసిన వైకాపా గజమాలతో పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ కంగాటి శ్రీదేవమ్మ సభకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజల సేవకై మేమున్నామని, ప్రజల 2019 ఆదరించినందుకే ఐదేళ్ళపాటు నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ వారికి సేవలు చేసుకోవడం జరిగిందన్నారు. గడిచిన ఐదేళ్ళ కాలంలో చూసుకుంటే కరోనా సమయం పూర్తిగా రెండేళ్ళ కాలం వృధా అయిపోయిందని, అయినా కూడా ప్రజలకు ఇచ్చిన మాటను తప్పకుండా ఎటువంటి లాభాలు లేకపోయినా కూడా కరోనా సమయంలో ప్రజలకు ప్రతి పథకాన్ని అందించిన ఘనత ఒక్క సిఎం జగనన్నకే దక్కిందన్నారు. కరోనా సమయంలో ప్రజలకు అండగా నిలిచింది కూడా జగనన్న సైన్యం వాలంటీర్లు మాత్రమే ప్రజలలో ఉన్నారని, అలాంటి వాలంటీర్ల సేవలను కూడా చంద్రబాబు హేళన చేసి మాట్లాడటం ఎప్పటికీ మరచిపోమన్నారు. అంతకుముందు వైకాపా యువనాయకుడు ఎల్లకృష్ణ అకాల మరణంతో పార్టీకి తీరనిలోటు అని, మృతి పట్ల కంగాటి శ్రీదేవమ్మ, రాష్ట్ర వైకాపా కార్యదర్శి కె.ప్రదీప్‌కుమార్‌రెడ్డి, కుటుంబ సభ్యులు మౌనం పాటించారు.



బహిరంగ సభలో మాట్లాడుతున్న కంగాటి శ్రీదేవమ్మ

# ‘బుట్టా’ గెలుపు నల్లేరుపై నడకనే..!

- ★ చేనేత బిడ్డకు ఎమ్మిగనూరు ప్రజల ఆశీర్వాదం
- ★ పట్టణ, ఎమ్మిగనూరు, గోనెగండ్ల మండలాల్లో ఆధిపత్యమే..?
- ★ నంద ‘వరం’లో నువ్వా – నేనా .. కలవని తమ్ముళ్లు
- ★ బివికి ఎర్రకోట చెక్...
- ★ గోనెగండ్లలో బుట్టాకు కలసివచ్చిన కోట్ల కోటరి
- ★ కూటమిలో మురారి ఎదురుదెబ్బ .. బుట్టా వైపుకే మొగ్గు
- ★ ఎంపీగా చేసిన సేవలు .. సౌమ్యమైన మనస్థత్వం కలిసొచ్చే అంశాలు



**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** చేనేత పురి ఎమ్మిగనూరులో చేనేత బిడ్డకు పట్టం కట్టనుందా అంటే ఇప్పటి రాజకీయ సమీ కరణలు అవును అనే సామాదానం వ్యక్తం చేస్తున్నాయి.. ఆమె 2014 నుండి 2019 వరకు కర్నూలు ఎంపిగా చేసిన సేవలు కూడా ఎమ్మిగనూరు ప్రజలకు గుర్తున్న నేపద్యంలో ఆమె గెలుపు నల్లెరుపై నడకలానే కళ్లకు కనిపిస్తున్నాయి. ఎమ్మిగనూరు పట్టణంలో చేనేతల ఓట్లు 36 వేలు ఉన్నయి.. జగనన్న అందిస్తున్న నేతన్న నేస్తం బుట్టాకు కలిసి వచ్చె అంశం.. అందులో చేనేతల ముద్దుబిడ్డ కావడం వారికి వచ్చిన అవకాశం ఎందుకు వదులుకోవాలనే సంకల్పానికి వచ్చారు.. 45 ఏళ్ల రాజ కీయాల్లో బివి కుటుంబం చేనేతల ఓట్లు దండుకుని చేసింది ఏముందని ఒక సారి వెనక్కు వెళ్లి చూసుకునే ఆలోచనలకు వచ్చారంటే బుట్టా గెలుపుకు బిసి, ఎస్సీ, ఎస్‌టి, మైనార్టీ వర్గాలు కూడా కంకణం కట్టుకున్నట్టు తెలుస్తుంది.. పట్టణంలో 2019 ఎన్నికల్లో బివికి మెజార్టీ 7 వేల పై చిలుకు వచ్చిన నేపద్యంలో అక్కడ చేనేత ఓటు బ్యాంకు బలంగా కనిపించింది. ఐతే 2024 ఎన్ని కల్లో అందుకు బిన్నంగా చేనేతలు ఆలోచిస్తున్న నేపద్యం లో బుట్టాకే పట్టణం పట్టం కట్టబోతుందని రాజకీయ విశ్లేషకులు ఆలోచిన .. ఇక ఎలాగు ఎర్రకోట ఇలాకా.. ఎమ్మిగనూరు మండలం ఎప్పటికి 15 నుంది 18 వేల మెజార్టీ వస్తుంది.. అక్కడ పట్టుబట్టి బుట్టా గెలుపుకు మనందరం ముందుండాలని తన అనుచరులకు బక్కా నిచ్చి చెబుతున్న నేపద్యంలో ఎమ్మిగనూరు మండల మెజార్టీ బుట్టాకు తగ్గదనేది తెలుస్తుంది.. గోనెగండ్ల మండలంలో ఎర్రకోటతోపాటు, కోట్ల హర్షవర్దన్‌రెడ్డి ప్రభావంతో వైకాపా మెజార్టీ ఖచ్చితంగా కనిపిసున్నా నేపద్యంలో కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి అనుచరులు కూడా బుట్టాకు జై కొట్టండంతో పాటు బాజాపా కూటమి నేత మురారి రెడ్డి బివికి చెయ్యిచ్చారు దీంతో మండలంలో మరింత వైకాపా పుంజుకున్ననట్టె..నంద ’ వరం ’ మెజా ర్టీలో వైకాపా , తెదేపా నువ్వా – నేనా అన్నట్టు కనిపి స్తున్నా గత ఎన్నికల్లో 5 వేలు ఓట్లుతో ఫ్యాన్ ప్రభం జనం కనిపిం చినా అందుకు బిన్నంగానే మెజార్టీ కనిపిస్తుంది.. నందవరం కేంద్రంగా బివి కూటమిలో ముగ్గురు నేతలది చేరోదారి కావడంతో తెలుగుదేశంలో



ముసలం ఈ సారి కూడా దెబ్బతినే విదంగానే కనిపిస్తుంది.. పార్టీల నేతల మద్య కుంపట్లు ఉన్న నేపద్యంలో అక్కడ ప్రజల తీర్పు ఆసక్తి కరంగానే ఉండబోతుంది.. వైకాపాలో మండల నాయకులు గ్రామాల్లో నేతలను సమన్వయం చేస్తూ ముందుకు పోతే మరో మారు మండల మెజార్టీని చాటిచెప్పడానికి వీలు కుదురుతుంది.. మండల కేంద్రం నందవరం, నగులదిన్నె, సోమలగూడూరు, ముగతి, కనకవీడు గ్రామాలు ఓట్లు బ్యాంకుపై మాత్రమే వైకాపా గెలుపు ఆశలు ఉంటాయి.. హాలహర్వి పంచాయితీలో గడ్డం చేరికతో బివి కూటమి కుదేలుగానే కనిపిస్తుంది.. అక్కడ నాలుగు గ్రామాల్లో మంచి పట్టును సాధించేదిశగా గడ్డం, రామకోటి, కెఆర్ కుటుంబంతో పాటు వాల్మీకి నేతలు, దళితులు ముందుకు పోతున్న నేపద్యంలో అక్కడ భారీ మెజార్టీ అందేస్తుంది అనేది తేలిపోయ్యింది.. ఇక బుట్టా దత్తత గ్రామం నాగలదిన్నె పుణరావాస కాలనీలో కోటి రూపాయలతో ఇంటింటికి మంచినీరు అందిం చారు.. 5లక్షలతో బస సెల్టర్ ఏర్పాటు చేశారు.. ఫిల్లర్ నీరు అందించే లక్ష్యంగా చర్యలు తీసు కుని మిషనరీ కూడా దించేశారు బుట్టా .. రోడ్ల వెయ్యించాలని నివేధికలు తయారు చేసేలోపు నాడు



అదికారంలో ఉన్న తెదేపా అడుగు అడుగున అడ్డుకున్న నేపద్యంలో అభివృద్ధి ఆగిపోయింది. ఇక నందవరం, నాగులదిన్నె గ్రామాల్లో బుట్టా సామాజిక వర్గం చేనేతలు అధికంగా ఉండటంతో మెజార్టీకి కలిసొచ్చేవిదంగానే ఉంది.. ముగ్గురు నేతలు మాత్రమే ఇక బివికి ఎర్రకోట మద్దతు ఉంటుందనే తమ్ముళ్లు చేస్తున్న అసత్య ప్రచారాలకు ఎక్కడికి అక్కడ ఎర్రకోట చెక్ పెట్టడం, బాజాపా నేత మురారి అనుచరుల మద్దతు బుట్టాకు ఇవ్వమనడం.. కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అను



చరులు వైకాపాలో చేరిపో వడంతో పాటు బుట్టా ఎంపిగా ఉన్న సుపరిచితం .. సౌమ్యు రాలు అనే ఒక అంశం బుట్టా గెలుపుకు కలిసొచ్చె అంశం.. ఇదిలా ఉండగా బుట్టా గెలుపు కోసం తనయుడు బుట్టా ప్రతుల్ , కోడలు సాహితీ ఇంటింటా జల్లడ బట్టి రెండేసి సార్లు ప్రచారం చేసుకున్నారు. బుట్టా రేణుకమ్మ గెలుపుతో ఎమ్మిగనూరులో వ్యాపార రంగంతో పాటు అన్ని వర్గాల అభివృద్ధికి ప్రాదాన్యం ఉంటుందని బరోసాను నింపుకుంటు పోయ్యారు.. కులాల వారిగా సభలు, సమావేశాలు బుట్టా గేమ్‌ప్లాన్‌లో ఓ మైలురాయి అనే చెప్పవచ్చు.. ఎర్రకోట అడుగుజాడల్లో ఆమె చేపట్టి ప్రచారం అదరహో అనిపించింది..

డోన్, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఇపుడు రాష్ట్రంలో మూడు నియోజకవర్గాలు రాజకీయంగా అందరి దృష్టిని ఆకర్శిస్తున్నాయి. ఇందులో ప్రధానంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పోటీ చేస్తున్న పులివెందుల శాపన సభ నియోజకవర్గం, ఆయన సోదరి షర్మిల, సోదరుడు అవినాష్ రెడ్డి పోటీ చేస్తున్న కడప లోక్‌సభ నియోజకవర్గంతో పాటు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పోటీ చేస్తున్న డోన్ శాసన సభా స్థానం. శాసన సభా స్థానాల విషయానికి వస్తే అభివృద్ధి పనులకు సంబంధించి పులివెందుల, డోన్ నియోజకవర్గాలకు మాత్రమే నిధులు ఎపటికపుడు విడుదల అవుతూ వచ్చాయి. కడప లోక్‌సభ స్థానంలో జగన్ సొంత చెల్లి షర్మిల, బాబాయి కుమారుడు అవినాష్ రెడ్డిలు పోటీ చేస్తుండటంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇక ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పోటీ చేస్తున్న డోన్ నియోజకవర్గంలో అభివృద్ధి సైతం బయటి ప్రాంతాల వారిని విశేషంగా ఆకట్టుకుంది. అయితే స్థానికంగా మాత్రం ప్రజలను ఆయన చేసిన అభివృద్ధి పనులు ఆకట్టుకోలేదు. బుగ్గన తన అధికారాన్ని ఉపయోగించి డోన్, బేతంచెర్ల, ప్యాపిలి మండల కేంద్రాల్లో పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేశారు. వీటికి సొంత భవనాలను కూడా నిర్మిస్తున్నారు. ఇక బేతంచెర్లలో విద్యా భవనాల సముదాయం పేరుతో ఒకే చోట పలు విద్యాలయాలకు నూతన భవనాల నిర్మాణం కొనసాగుతోంది. డోన్ పట్టణంలో ఒక 100 సడకల ఆసుపత్రి నిర్మించి భవనాన్ని నిర్మించారు. ఇంత వరకు బాగానే ఉంది. ఇవన్నీ కనిపించే అభివృద్ధిగా చెప్పుకున్నా కరువుకు నిలయమైన డోన్ నియోజకవర్గంలో తాగు, సాగు నీటి సమస్యకు మాత్రం ఒక పరిష్కారం చూపలేదని స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో

## కనిపించేలా భవనాలు కట్టించి...

# కనిపించని నీటి సమస్యను వదిలేసి..!


తాగునీరు లేక పోవడం తమ బాధను కోట్లకు చెప్పుకుంటున్న గ్రామీణులు (ఫైల్ ఫోటో )

- త్రాగునీటి సమస్యను పట్టించుకోని ఆర్థిక మంత్రి
- పల్లెల్లో దారుణంగా మురుగునీటి పారుదల సౌకర్యం
- పంచాయితీ నిధులను దారి మళ్లించడంపై అసంతృప్తి
- నిర్మాణం పూర్తయిన టిడ్కో ఇళ్లను ఇవ్వకపోవడం
- నత్తనడకన సాగుతున్న జగనన్న కాలనీల నిర్మాణం

మొత్తం 148 గ్రామాలు ఉండగా అందులో 80శాతం ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. ప్రజల అవసరాలకు తగ్గట్టుగా తాగునీటిని అందించ లేకపోయారని బుగ్గన ప్రజల భగ్గుమంటున్నారు. గోరుకల్లు జలాశయం నుంచి తాగునీటిని డోన్ నియోజకవర్గానికి అందిస్తానని హామీ ఇచ్చి సిమెంటు నగర్ వరకు నీటిని తీసుకువచ్చి ఆపేశారని ఆరోపిస్తున్నారు. ఆ నీరు ఫ్యాక్టరీకి వినియోగిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ప్రచారం సందర్భంగా టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డికి ప్రజలు పెద్ద ఎత్తున ఫిర్యాదు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మురుగునీటి పారుదల సౌకర్యంపై కూడా ప్రజల మండిపడుతున్నారు. గ్రామ పంచాయితీ నిధులను సంక్షేమ పథకాలకు పంపిణీ చేయడంతో సమస్యల పరిష్కారం సాధ్యం కాలేదని సర్పంచ్‌లు వాపోతున్నారు. ఇక అనేక గ్రామాల రహదారుల పరిస్థితి అధ్వానంగా ఉంది. ఈ విషయంపై కూడా బుగ్గన రాజా రెడ్డిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణాల్లో భవనాలు నిర్మిస్తే తాగునీటి సమస్యను ఎవరు పరిష్కరిస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. ఇక హంద్రీ%-%నీవా కాలువ నుంచి డోన్ నియోజకవర్గానికి సాగునీటిని అందించే విషయంలో కూడా ఆయన విఫలమయ్యారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఇక డోన్ పట్టణంలో 2014%-%2019 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్ల సముదాయం నాటి ప్రభుత్వం ప్రారంభించినా తరువాత ఏర్పాటైనా ప్రభుత్వం వాటిని లబ్ధిదారులకు ఇవ్వలేదని ప్రజల్లో అసంతృప్తి నెలకొని ఉంది. ప్రభుత్వం ఏర్పాటైన తరువాత గతంలో ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల తొలగించి వైసిపి సూచించిన వారికి జాబితాలో చోటు కల్పించడంతో కొందరు లబ్ధిదారులు కోర్టును ఆశ్రయించారు. దీంతో ఇళ్లను లబ్ధిదారులకు అందించడంలో బుగ్గన సఫలం కాలేదని ప్రజలంటున్నారు. మరో వైపు వైసిపి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత జగనన్న కాలనీల పేరుతో ఇంటి


రంగులు వేసి లబ్ధిదారులకు ఇవ్వని డోన్ పట్టణంలోని టిడ్కో గృహాలు (ఫైల్ ఫోటో)

నిర్మాణాలను ప్రారంభించినా ఎక్కడా పూర్తి కాలేదని పేర్కొంటున్నారు. అనేక కాలనీలు గ్రామాలకు దూరంగా మౌళిక సదుపాయాలు లేకుండా నిర్మిస్తున్నారని అవి ప్రజలకు ఏ మేరకు ఉపయోగపడుతాయని వారు ప్రశ్నిస్తున్నారు. తాగునీరు, మురుగు నీటి పారుదల, అంతర్గత రహదారుల నిర్మాణం వంటివి పట్టించుకోలేదని వారంటున్నారు. కాగా గత ప్రభుత్వ హయాంలో మూసివేపిన పాణ్యం సిమెంటు కర్మాగారాన్ని తమ ప్రభుత్వం వచ్చాక తిరిగి ప్రారంభించినా అంతకు ముందు పని చేసిన వారందరినీ తొలగించి ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకువచ్చి ఉద్యోగాలు ఇచ్చారని బేతంచెర్ల మండల వాసులు మండిపడు తున్నారు. అంతకు ముందు 750 ఉద్యోగాలు ఉంటే వాటిని 630 మందికి కుదించి స్థానికులకు నామ మాత్రంగా ఉద్యోగాలిచ్చి ఇతర అన్నింటిని ఉత్తర భారతదేశం కార్మికులతో భర్తీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కర్మాగారంపై పరోక్షంగా ఆధారపడిన కుటుంబాలు సైతం వీధిన పడ్డాయని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక నియోజకవర్గంలో పూర్వం నుంచి ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్న వేలాది ఎకరాలకు రెడ్ మార్కు వేసి వాటిపై గతంలో రైతులకు ఉన్న హక్కులను తొలగించారని కూడా వాపోతున్నారు. పైకి కనిపించే అభవృద్ధితో బుగ్గను ఇబ్బంది లేదన్న ప్రచారం నుంచి స్థానికంగా ఉన్న పరిస్థితుల నేపథ్యంలో కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి విజయావకాశాలు పూర్తి స్థాయిలో మెరుగు పడిరదని స్థానిక ఓటర్లు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది

# తెలుగుదేశం పార్టీనే...

**– టిడిపి అభ్యర్థి వీరభద్రగౌడు**

**మహిళలకు అండగా చంద్రన్న.. వైకుంఠం జ్యోతి**

**ఆలూరు, హులబీడు గ్రామాల ప్రచారంలో టిడిపి నాయకులు**


హులేబీడులో ప్రచారం నిర్వహిస్తున్న వీరభద్రగౌడు

ఆలూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిచి అధికారం చేపట్టబోతుందని ఆలూరు టిడిపి అభ్యర్థి వీరభద్రగౌడు,మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతిలు అన్నారు.శనివారం ఆలూరు పట్టణంతో పాటు హులేబీడు,తుంబలబీడు గ్రామాలలో వారు ఇంటింట ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి నాయకులు అఘాయిత్యాలకు, అరాచకాలకు ప్రజలు టిడిపి వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు.2024 లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తథ్యమని గతంలో 2014 ఎన్నికల్లో టిడిపి విజయఢంకా మోగించిందని అన్నారు. చంద్రబాబు ప్రవేశ పెట్టిన సూపర్‌సిక్స్ పతకాలు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్‌లను ఉచితంగా అందిస్తామని మహిళలకు నెలకు 1500 రూపాయలు అందిస్తామని వారికి ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని అన్నారు. రైతులకు ఏడాదికి పంటరుణం కింది 20 వేలు అందిస్తారని అలాగే అమ్మకు వందనం విద్యాదీవెన కల్పిస్తామని డ్వాక్రా గ్రూపులకు సున్నా వడ్డీ పతకం అందిస్తామని అన్నారు.రాష్ట్రంలో వైసిపి ప్రవేవ పెట్టిన సంక్షేమ పతకాలు పేద ప్రజలదగ్గర మద్యానికి అధికంగా వసూలు చేసిన సొమ్ము అని పేదవారిఆరోగ్యాలతో ఆడుకుంటున్నారని అన్నారు.ఆలూరు నియోజకవర్గంలో తాగునీరు.సాగునీరు అందిస్తామని వేదావతి, నగరడోణ రిజర్వాయర్‌లతో పాటు ప్రతి మండలానికి ఒక సమ్మరస్టోరేజ్ ట్యాంకు నిర్మిస్తామన్నారు. యువకులను ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మెగా డిఎస్సీ అందిస్తామని నిరుద్యోగ భృతి చెల్లిస్తామన్నారు. జూన్‌లో రాష్ట్రం పసుసుమయం అవుతుందని చంద్రబాబు సిఎంగా ప్రమాణ స్వీకారం చేస్తారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కేసన్న, ఎంపిటిసి రమేష్, వెంకటేష్, గోవిందు, రహమాన్, నాగరాజు, రాము యాదవ్, లోకేష్, అంజి, అంబన్నలు పాల్గొన్నారు.


ఆలూరులో ప్రచారం నిర్వహిస్తున్న వైకుంఠం జ్యోతి

## ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దాం..

# జగనన్నను మళ్లీ గెలిపిద్దాం...

- వైసిపి ఎంఎల్ఏ అభ్యర్థి విరుపాక్షి
- రాష్ట్రం అభివృద్ధి బాట పట్టాలంటే జగనన్న మళ్లీ సిఎం కావాలి
- ఆలూరు నియోజకవర్గంలో ఆఖరిరోజు సుడిగాలి ప్రచారం

ఆలూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్రం అభివృద్ధి బాట పట్టాలంటే ,సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే మళ్లీ సిఎంగా జగనన్నగె లవాలని ఆలూరు వైసిపిఅభ్యర్థి బుసినేవిరుపాక్షి అన్నారు. శనివారం ఆలూరు,ఆస్పరి,చిప్పగిరి మండలాల్లో వారు వైసిపినాయకులు వైకుంఠం మల్లికార్జున,మాజీ ఎంఎల్‌సి మసాల పద్మజ,శశికళ కృష్ణమోహన్‌లతో కలిసి సుడిగాలి పర్యటన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపిఅభ్యర్థి బుసినే విరుపాక్షి టికెట్ రాకముందే నియోజకవర్గంలో ఎన్నో దేవాలయాలకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు,కమ్యూనిటి హాల్‌లకు సహాయం అందించారని అన్నారు.అడిగిన ప్రతి ఒక్కదేవాలయానికి,ఎస్సీ,బిసి,ముస్లిం మందిరాలకు చేతనైనంత ఆర్థిక సహాయం అందించారని అటువంటి గొప్ప మనుసున్న వ్యక్తిని ఆలూరు నియోజకవర్గ ప్రజలు మరచిపోరని అన్నారు. దేవాలయాలకే కాదు హత్తిబెలగల్ తదితర గ్రామ ప్రజలు తమ పొలాలకు వెళ్లు దారులుకు కూడా తగినంత ఆర్థిక సహాయం అందించారని అన్నారు.రాష్ట్రంలో జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలు అమలు కావాలంటే వైసిపి అధికారంలోకి రావాలని అమ్మ ఒడి,ఆసరా,చేయూత,విద్యా,వసతి దీవెనలు, కళ్యాణమస్తు రైతు భరోసా లంటి పతకాలు ప్రతి ఒక్కరికి అందించారని ప్రతి కుటుంబం వైఎస్ జగనన్న నుండి పార్టీలకు అతీతంగా 50 వేల నుండి లక్ష రూపాయల వరకు ఆర్థిక సహాయం పొందారని అన్నారు.ఇది పెత్తందార్లకు,పేదవాడికి జరిగే యుద్ధం అని ఈ నెల13వ తేది సోమవారం జరిగే ఎన్నికల సమరానికి ప్రజలందరూ సిద్దంగా ఉండాలని మీబిడ్డ జగనన్న కోరారని అన్నారు.ఆలూరు నియోజకవర్గంలో తాగునీరు,సాగునీరు.రోడ్లు ప్రధాన సమస్యలు అని వాటిని పరిష్కరిస్తామని అన్నారు. మెరుగైన వైద్యం కోసం సుదూర పట్టణాలకు వెళ్లకుండా ఆలూరులో గర్భినీలకు,చిన్న పిల్లలకు స్పెషలిస్టు వైద్యులను నియమిస్తామని అన్నారు. పశ్చిమ ప్రాంతమైన ఆలూరు నియోజవర్గంలో వేదావతి,నగ రడోణ,ఏబిసి తూము ఏర్పాటు చేయిస్తామని అన్నారు.చిప్పగిరి మండల రైతులకు హెచ్ ఎల్‌సి నుండి నీరు అందకపోయినా హంద్రీనీవా నుండి చిప్పగిరి,దేవనకొండ మండలాలకు సాగునీరందిస్తామన్నారు.జగనన్న ఎందరో కోట్లు పట్టుకొని టికెట్ కోసం పాకులాడుతుంటే పేదవాడినైన నన్ను గుర్తించి సర్వేల ద్వారా నాకు టికెట్ కేటాయించారని అన్నారు. మంత్రి గుమ్మనూరు అడ్డుపడినా జగనన్న తనవైపే నిలిచారన్నారు.నాడు 2014 ఎన్నికల్లో ప్రత్యర్థులుగా తలబడ్డ వీరభద్రగౌడు,జయరాంలు ఇప్పుడు ఒక్కటై తనను ఓడించడానికి కుట్రలు పన్నుతున్నారని అయినా ప్రజలు తనవైపు ఉన్నారని అన్నారు.కావున నియోజకవర్గ ప్రజలు మంచి,చెడును ఆలోచించి మీకు అందుబాటులో ఉంటున్న విరుపాక్షి అయిన తనకు,ఎంపి అభ్యర్థి బి.వై.రామయ్యకు రెండు ఓట్లు బటన్ నొక్కి గెలిపించాలని జగనన్నను సిఎంగా చేయాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.


ప్రచార రథంపై వైసిపి జనసందోహం మద్య విరుపాక్షి


ప్రచారంలో అవ్వను ఓటు అడుగుతున్న విరుపాక్షి, వైసిపి నాయకులు

సూర్య
ఆదివారం 12 మే 2024

# శిల్పా రవి కోసం ఎక్కడికైనా వస్తా


అల్లు అర్జున్‌ను గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** స్నేహం కన్నా మిన్న లోకాన లేదురా! కడదాక నిన్ను విడిచిపోదురా! దోస్త్ మేరా దోస్త్ తుహి మేరా జాన్ నువ్వే నా ప్రాణమంటూ సినీ గేయ రచయితలు స్నేహానికి బాహ్యం చెప్పారు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్. స్నేహానికి ఉన్న గొప్పతనం ఎంత చెప్పినా తక్కువే అవుతోంది. మరుపు స్నేహానికి మర్చిపోని అనుబంధానికి నిలువెత్తు రూపంగా నిలిచారు ఆ ఇద్దరు స్నేహితులు శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌లు. నిజమైన స్నేహానికి సినీ హీరో అల్లు అర్జున్ అర్ధం చెప్పారు. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సినీ హీరో అల్లు అర్జున్ తన స్నేహితుడు నంద్యాల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డికి మద్దతు ఇచ్చేందుకు శనివారం నంద్యాలకు వచ్చారు. నంద్యాలకు చేరుకున్న అల్లు అర్జున్‌కు శిల్పా రవి అభిమానులు, అల్లు అర్జున్ అభిమానులు గజమాలతో స్వాగతం పలికారు. అక్కడి నుంచి అల్లు అర్జున్ దంపతులు ఎమ్మెల్యే శిల్పా రవి ఇంటికి చేరుకున్నారు. వీరికి మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి, శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి సతీమణి నాగిని రవిసింగారెడ్డి, శిల్పా రెడ్డి, ధరణి రెడ్డిలు ఆత్మీయ స్వాగతం పలికారు. అల్లు అర్జున్ అభిమానులకు అభివాదం చేశారు. తన మిత్రుడు శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డికి ఎన్నికల్లో మద్దత్తు ప్రకటించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అల్లు అర్జున్ మాట్లాడుతూ శిల్పా రవి నాకు రాజకీయాల్లోకి రాక ముందు నుంచే 14 సంవత్సరాలుగా మంచి స్నేహితుడు అని అన్నారు. రాజకీయాల్లోకి రాక ముందు వారానికి, పది రోజులకు ఒకసారి రవిని కలిసేవాళ్లమన్నారు. రవి రాజకీయాల్లోకి వచ్చిన తరువాత ఈ ఐదు సంవత్సరాల్లో కలవడం తగ్గిందన్నారు. కారణం శిల్పా రవి రెడ్డి ప్రజల కోసం ఎంతో కష్ట పడుతున్నట్లు అర్ధమైందన్నారు. ఆయన పడుతున్న కష్టాన్ని గుర్తించి మద్దతు తెలిపేందుకు నంద్యాలకు రావడం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో శిల్పా రవి విజయం సాధించినప్పుడు ట్వీట్ చేసి అభినందించానని, ఇది తనకు సంతృప్తి ఇవ్వలేదన్నారు. అందుకే ప్రత్యక్షంగా తన సంపూర్ణ మద్దతు ఇచ్చేందుకు వచ్చానన్నారు. శిల్పా రవి రెడ్డి ఎక్కడున్నా ఆయన ప్రాణమంతా నంద్యాలలోనే ఉంటుందన్నారు. తాను కష్టపడే విధానం ఎంతో నచ్చిందని ప్రత్యేకంగా అభినందించేందుకు నంద్యాలకు వచ్చానన్నారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించి రాజకీయ ప్రస్థానంలో అనేక ఉన్నత స్థానాలను అధిష్టించాలని, అది చూసి సంతోషించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ అల్లు అర్జున్ పుష్ప-2 సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండేవారని, అయినా మిత్రుడిని గెలిపించడానికి తన సంపూర్ణ మద్దతు తెలియజేయడం కోసం 600 కిలో మీటర్లు ప్రయాణం చేసి రావడం మరిచిపోలేని ఘట్టమన్నారు. అల్లు అర్జున్‌ని కలిసినప్పుడు సామాజిక సేవ గురించి మాట్లాడుతూ ప్రజలకు ఏ విధంగా మంచి చేయాలి అనే వాటిపై చర్చించుకునే వారమన్నారు. సినీ హీరో అయినా సరే ప్రజలకు మంచి చేయాలని, మనతో పాటు పది మందిని అభివృద్ధిలోకి తీసుకు రావాలని తనతో పాటు తన మిత్రులు అందరూ మంచి స్థాయిలో ఉండాలని ఆలోచించే వ్యక్తి అని అన్నారు. అల్లు అర్జున్‌కు, తనకు దాదాపు 14 ఏళ్లు అనుబంధం ఉందని, కలిసి తిరిగే వారమన్నారు. అల్లు అర్జున్ రాజకీయాల్లో లేకున్నా రాజకీయాల్లో ఎలా ముందడుగు వేయాలో చెప్తూ వెన్ను దట్టి ప్రోత్సహించారన్నారు. నా విజయాన్ని ఆకాంక్షించి మద్దతు తెలిపిన అల్లు అర్జున్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నిన్నటితో ముగిసిన ఎన్నికల ప్రచారం

**(మొదటిపేజి తరువాయి..)**

మామూలుగానే మారింది.. తుంగభద్ర తీరం అంతా ఏరులై మద్యం పారుతుంది.. తుంగభద్రమ్మలో చుక్క నీరు లేకపోవడంతో ఎక్కడైనా ఏరుదాటి అక్రమంగా అంతరాష్ట్ర మద్యాన్ని తరలిస్తున్నారు లిక్కర్ డాన్‌లు ఎన్నకలు అన్నకా ఇలాంటివి మామూలే అంటూ అధికారులు చేతులు ఎత్తేయడంతో గ్రామాల్లో మందుబాబులకు ఎన్నకల పండగ జరుగుతుంది.. ఇక ఎవరి జాతకాలు ఎలా ఉంటాయో అన్నది మాత్రం బేరూజు వేసుకుంటున్నారు. ఇక మంత్రాలయంలో తెదేపా నుండి వాల్మీకీ సామాజిక వర్గం నుండి రాఘవేంద్రరెడ్డి తొలిసారి ఎనిన్కల రంగంలో నిలిచారు.. ఇక్కడ వాల్మీకి ఓటు బ్యాంకు అధికంగా ఉన్న నేపద్యంలో తిక్కారెడ్డిని తప్పించి అనూమ్యంగా వాల్మీకులుకు చోటు దక్కింది.. ఇది వాల్మీకులు ఐక్యంగా రాఘవేంద్రున్ని గెలుపు గుర్రం ఎక్కిస్తారా అంటే తిక్కారెడ్డి అనుచరులు కాస్తా ఎడబాటుతో గెలుపు సాధ్యం కనిపించదనే తెలుసుంది. అయితే ఇప్పటికే హ్యాట్రిక్ విజయాలతో ఊపుమీదున్న బాలన్న నాలుగో విజయం ఏలాగైనా సాదించాలనే దిశగా ఉరకలేస్తున్నా వాల్మీకులు జత కడితే ఓటమి తప్పదనే భయంలో ఉన్నట్టు సాంకేతాలు కనిపిస్తున్నాయి.. దీంతో నోట్ల కట్టలకు పని చెప్పినట్టు తెలుస్తుంది. 2019 ఎన్నకల కంటే రెండింతలు ఎక్కవ చేసి ఓటర్లకు పంచడంలో పనిపెట్టుకున్నట్లు సమాచారం.. 2009 న్నికల్లో కాంగ్రేస్ అభ్యర్థి దాలవాయి రామయ్య వాల్మీకి అభ్యర్తిపై కేవలం 10 వేల ఓట్లతో తొలిసారిగా నెగ్గిన బాలనాగిరెడ్డి మరోమారు వాల్మీకులు చేతికి చిక్కకూడదనే పావులు కదుపుకుంటున్నారు. భారీ మెజార్టీ సాదించాలనే దిశకు వెళ్లారు.. ఇక ఆదోనిలో హ్యాట్రిక్ సాదించాలనే దిశగా అడుగులు వేస్తున్న సాయన్నకు బాజాపా కొత్త అభ్యర్ధి డాక్టర్ పార్థ సారథి నుండి బలంగా పోటి తగిలిందనే రాజకీయాల్లో చర్చ.. కొత్తదనాన్ని ఆదోని కోరుకుంటుందా.. లేక కొత్త అభ్యర్ధి అని నాన్ లోకల్ అంటూ పార్ధనన్నను ఆదోని కొండలు దాటిస్తారా చూడాలి.. ఆలూరులో వీరభద్రుడు గెలిచిన పాపాన పోలేదు.. అక్కడ విరుపాక్షి వైకాపా అభ్యర్థి కూడా ఈ ఎన్నకల్లో తొలిసారిగా దిగారు అక్కడి ఇద్దరి సామాజిక వర్గాలు బలంగా ఉన్నాయి ఈ నేపద్యంలో గెలుపు ఎవరిని వరిస్తుందో చూడాలి.. పత్తికొండ నుండి శ్రీదేవి రెండవ విజయం సాదించాలని ఉవిళ్లూరుతుంది.. ఆమె జగనన్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయ్యడంతో పాటు గడప గడపకు తిరిడి అభివృద్ధి పనులకు నాందిపలికింది.అయితే ఇద్దరి మద్య పోటీ రసవత్తరంగా కనిపిస్తుంది.. కోడుమూరులో లోకల్, నాన్‌లోకల్ అంటూ వైకాపా అభ్యర్థిపై ఆదిమూలపు సురేష్‌పై పై చెయ్య సాదించేందుకు బొగ్గుల దస్తగిరి ప్రచారం చేపట్టినా .. కోడుమూరు ఇలాకలో కోట్ల కుటుంబం ప్రాభావంతో ఇద్దరూగెలుపు ఓటములు సమానంగానే కనిపిస్తున్నాయి. . ఎమ్మిగనూరు నుండి వైకాపా అభ్యర్థి బుట్టా రేణుక చేనేత బిడ్డ ఇక్కడి వాసులకు సుపరిచితురాలు అయినప్పటికి 45 ఏళ్లు రాజకీయ అనుబంధం ఉన్న బివి మోహన్‌రెడ్డి తనయుడితో జయనాగేశ్వరరెడ్డితో తలబడుతుంది.. ఆమె మాజీ ఎంపిగా ఉన్నరోజులతో పాటు ఇక్కడ వియ్యం కులు కుటంబంతో చేనేతల సంబందాలు , బిసి వర్గాలు తోడుతో పాటు ఎమ్మెల్యే ఎర్రకోట ఇలాక అంతా మద్దతుగా నిలిచింది.. దీంతో గెలుపు నల్లెరుపై నడకలా కనిపిస్తున్నా.. బివి కోటరి కూడా బలంగా ఉంది కాని కలిసి రాని అంశాలుతో పాటు స్వయం కృపారాదం ఎలా గట్టెక్కిస్తుంది అన్నది తమ్మళ్లు ఆందోళన చెందుతున్నారు. కర్నూలులో టిజి , భరత్ ఈ సారి ఎలాగైనా అసెంబ్లీ మెట్లు ఎక్కాలని చూస్తున్నారు.. ఇక్కడ మైనార్టీ సామాజిక వర్గం నుండి ఇంతియాజ్ ఐఎఎస్ అధికారి ఎన్నికల బరిలో దిగారు మంచి పేరున్న కుటంబం కావడంలో ఇక్కడ రెండు పార్టీల మద్య బిగ్ ఫైట్ జరగనుంది..

## జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలి



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** గ్రామాలలో ప్రజలు సంతోషంగా ఉండాలంటే మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ఆళ్లగడ్డ శాసనసభ్యులు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రరెడ్డి, ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని ఓబులంపల్లి, కోట కందుకూరు గ్రామాలలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మన రాష్ట్రంలో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించారని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.గతంలో దివంగత ముఖ్యమంత్రి మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో తెలుగుగంగ ప్రధాన కాలువకు సాగునీరు అందించడం జరిగిందని, అలాగే సమృద్ధిగా వర్షాలు కురవడంతో రైతులు పంటలు పుష్కలంగా పండించుకున్నారని, ఆయన వారసుడిగా ఐదేళ్లుగా జగనన్నపాలెంలో రైతులు సంతోషంగా ఉన్నారని రైతులు ప్రజల సంక్షేమానికి తండ్రి కొడుకులు ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు. జగనన్నపాలనలో తెలుగు గంగ ప్రధాన కాలువ బ్లాక్ ఛానల్ లను పిల్లకాలువలను మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీరు అందించడం జరిగిందని వివరించారు. చంద్రబాబు మాయమాటలతో ఎవరు మోసపోవద్దని, పేద ప్రజలు సంతోషంగా ఉండాలంటే జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో అభివృద్ధి ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోని టిడిపి నాయకులు ముసలి కన్నీరు కారుస్తూ అది చేస్తాము ఇది చేస్తామంటూ మాయ మాటలు చెప్తున్నారని టిడిపి నాయకులు చెప్పే మాయమాటలకు దీటుగా ప్రజలు సమాధానం చెప్పేలా ఎన్నికల మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసీపీని గెలిపించాలని ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డిని ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లంచాలు తీసుకున్న నిందితులను వదిలేశారు

**- న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తాం ..కుటుంబీకులు**


జీపును అడ్డుకుంటున్న కుటుంబ సభ్యులు, మహిళలు

**మహానంది, మేజర్‌న్యూస్:** నల్లమలలో వన్య ప్రాణులను వేటాడి మాంసం విక్రయించిన కేసులో అసలైన నిందితులను వదిలేసి మమ్ములను అరెస్టు చేశారంటూ బాధితులు వాపోయారు. శనివారం వన్య ప్రాణులను వేటాడిన కేసులో ముగ్గురిని అరెస్టు చేశారు. వారిలో సిద్ధు, శ్రీకాంత్, కార్తీక్‌లు ఉండగా మరో ముద్దాయిని సురేష్‌ను వదిలేశారంటూ బాధితులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వారిని నంద్యాలకు ఫారెస్టు అధికారులు తరలిస్తుండగా కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఈశ్వర్ నగర్ కాలనీ వద్ద జీపును అడ్డుకొని తమ నిరసనలను వ్యక్తం చేశారు. తమ వారిని ముగ్గురిని మాత్రమే అరెస్టు చేశారని ఫారెస్టు అధికారులు లక్షల రూపాయలు లంచాలు తీసుకొని అసలైన ముద్దాయిలను వదిలేశారని ఆరోపించారు. దాదాపు గంటపాటు అధికారులతో వాగ్వివాదాలకు దిగారు. ఫారెస్టు అధికారులు చేసేదేమి లేక నిందిలను వెనక్కి తీసుకొని వెళ్లి పర్యావరణ కేంద్రంలో ఉంచారు. ఉన్నతాధికారులకు సమాచారం అందించడంతో రేంజర్ దినేష్‌కుమార్ రెడ్డి పర్యావరణ కేంద్రంకు చేరుకొని విచారణ చేపట్టారు. దాదాపు రెండు, మూడు గంటలపాటు కుటుంబీకులతో మంతనాలు జరిపి అందరినీ అరెస్టు చేస్తామని సర్ది చెప్పారు. నిందితులు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదని శాఖాపరమైన చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేయమని తెలిపారు. ఎట్టకేలకు వాదనలు భారీ ఎత్తున జరుగడంతో అధికారులకు, కుటుంబీకులకు మధ్య వాదోపవాదాలు జరిగి చివరకు అక్రమ అరెస్టును అడ్డుకునేందుకు ఫారెస్టు జీపుకు అడ్డంగా పడుకొని ప్రాణత్యాగానికైనా సిద్ధమని మాకు న్యాయం జరిగేవరకు పోరాడుతూనే ఉంటామని కుటుంబీకులు పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌తోనే దేశం, రాష్ట్రం క్షేమం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్‌తోనే దేశం, రాష్ట్రం క్షేమంగా ఉంటుందని జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు బతుకన్న అన్నారు. శనివారం నగరంలోని జిల్లా ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాళ్లరాస్తుందన్నారు. దేశ సంపదను అంబాని, ఆదానీలకు దోచి పెడుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. 13న జరిగే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు.

## ఎన్నికలలో అభ్యర్థులు, పార్టీలు సహకారం అందించాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో పోటీ చేసిన అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీనివాసులు కోరారు. శనివారం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు చివరి 48 గంటల ప్రోటోకాల్‌పై జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 13న జరిగే పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తమవంతు సహకారాన్ని అందించాలన్నారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి పోలింగ్ మెటీరియల్ పోలింగ్ కేంద్రాలకు చేరవేయడం, పోలింగ్ పిదప తిరిగి ఆర్‌జీఎం, శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంల్లో భద్రపరిచేంతవరకు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుని సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశామన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి 200మీటర్ల వెలుపలే ఏజెంట్లు కౌంటర్లు ఏర్పాటు చేసుకోవాలే తప్ప ఎలాంటి జెండాలు, బ్యానర్లు, ప్రచారానికి సంబంధించి ఐటమ్స్ ఏవి ఉండరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. పోటీ చేసే అభ్యర్థులకు ఒక వాహనం, ఎన్నికల ఏజంట్లకు ఒక వాహనం, అసెంబ్లీ సెగ్మెంట్లకు ఒక వాహనం చొప్పున మూడు వాహనాలనే అనుమతిస్తామన్నారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు పెద్ద ఎత్తున పోలీస్ సిబ్బందిని నియమించామని, ఎలాంటి గొడవలకు అవకాశం ఇవ్వకుండా పండుగ వాతావరణంలో జరుపుకొనేందుకు అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో సీఏపీఎఫ్ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. కొన్ని ప్రదేశాల్లో ఇరు పార్టీలకు చెందిన వర్గీయులు అడ్డా చేసుకుని కూర్చొని అనవసర గొడవలకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఎస్పీ సూచించారు. నియోజకవర్గ ఓటరు మినహా ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఉంటే బయటకు పంపిస్తామన్నారు. అలాగే మ్యారేజ్ ఫంక్షన్ హాల్, కమ్యూనిటీ హాల్, లాడ్జిలు లాంటి వాటిని కూడా ట్యాగ్ చేయడం జరుగుతుందన్నారు.



## ప్రశాంతంగా ఎన్నికలు జరుపుకోవాలి..ఎస్ఐ జగన్‌మోహన్


కవాతు నిర్వహిస్తున్న బీఎస్ఎఫ్ జవానులు, పోలీస్ సిబ్బంది

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని సార్వత్రిక ఎన్నికల దృ ష్ట్యా గ్రామాలలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరుగకుండా పోలింగ్ కేంద్రాల దగ్గర బీఎస్ఎఫ్ జవాన్లతో సమస్యాత్మక గ్రామాలలో కవాతు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ జగన్ మోహన్ తెలిపారు. దీనిలో బిఎస్ఎఫ్ జవానులు, ఎస్ఐ జగన్ మోహన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి ఉమ్మడి ప్రభుత్వంతోనే


మాట్లాడుతున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యమని ఉమ్మడి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల గ్రామంలో శనివారం కాటన్ బోర్డ్ మాజీ డైరెక్టర్ చింతకుంట శ్రీనివాసరెడ్డి వాసుతో కలిసి ప్రజాగలం రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రజలకు పది రూపాయలు ఇచ్చి ?100 దోచుకుంటున్నాడు అన్నారు. విద్యుత్ బిల్లులు సర్ చార్జీల పేరుతో బాదుతున్నారన్నారు. అభివృద్ధి ఉమ్మడి ప్రభుత్వం సాధ్యమని ఈనెల 13న జరగబోయే ఎన్నికల్లో టిడిపి తరపున బరిలో ఉన్న నన్ను, నంద్యాల పార్లమెంట్ టిడిపి అభ్యర్థి బైరెడ్డి శబరిలకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో టిడిపి నాయకులు చింతకుంట రామ్ శేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ నరసింహులు, మద్దిలేటి, బాల పుల్లారెడ్డి, బద్రి సుధాకర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వలసల గ్రామ వైకాపా నాయకులు టిడిపిలో చేరిక


కోట్ల సుజాతమ్మ సమక్షంలో టిడిపిలో చేరిన వలసల గ్రామ వైకాపా నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్ః** మండల పరిధిలోని వలసల గ్రామానికి చెందిన వైకాపా నాయకులు రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిలో ఆర్.మద్దిలేటిస్వామి, ఎస్. మధుకృష్ణ, టి.ఎల్లకృష్ణ, టి.శ్రీనివాసులు, సి.మధుకృష్ణ, టి.పురుషోత్తం, నెట్టికంటి ఆర్.వెంకటరమణ, టి.హరికుమార్‌లు చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 30 ట్రాక్టర్లతో తరలివచ్చిన దేశాయి, వైసీపీ నాయకులు


సభకు ర్యాలీగా వస్తున్న దేశాయి,వైకాపా నాయకులు, కార్యకర్తలు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** వెల్దుర్తి మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన వైకాపా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు మాజీ జడ్పిటిసి, సచివాలయాలు, గృహసారథుల కన్వీనర్ దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి తన అనుచరవర్గం, వైకాపా నాయకులు, కార్యకర్తలతో కలిసి మండల పరిధిలోని ఎల్.నగరం గ్రామం నుండి దాదాపు 30 ట్రాక్టర్లతో ర్యాలీ సభకు చేరుకున్నారు. బహిరంగ సభకు ట్రాక్టర్ల ద్వారా ర్యాలీగా రావడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## ప్రజాగళం బహిరంగ సభకు భారీగా బయలుదేరిన జనసైనికులు

**– పవన్ కళ్యాణ్ జిందాబాద్ అంటూ నినాదాలు**


ర్యాలీ దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాలలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన ప్రజా గళం బహిరంగ సభకు జనసేన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. నంద్యాల పట్టణం రాజ్ థియేటర్ సమీపంలో పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో ప్రజా గళం బహిరంగ సభ నిర్వహించారు. జనసేన నాయకులు రాచమడుగు చందు, సుందర్, గురు ఆధ్వర్యంలో జనసేన కార్యకర్తలు పట్టణ పుర వీధుల్లో పవన్ కళ్యాణ్ జిందాబాద్, రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు రావాలని నినాదాలు చేశారు. చందు, సుందర్, గురులు మాట్లాడుతూ పొత్తులో భాగంగా టీడీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నామన్నారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన సైనికులు పొత్తు కుదిరినప్పటి నుంచి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రచారంలో చురుగ్గా పాల్గొన్నారన్నారు. ప్రచారం చివరి రోజు కావడంతో బహిరంగ సభకు నారా చంద్రబాబు నాయుడు రావడంతో ఆయన రాష్ట్ర భవిష్యత్తు, అభివృద్ధి పై చేసిన ప్రసంగం అందరిని ఆకట్టుకుందన్నారు. బాబు, పవన్‌లతో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఉద్యోగాలు రావాలంటే బాబు రావాలన్నారు. ప్రతి ఒక్కరు కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## భూకబ్జాలు కాకుండా-భూ హక్కు చట్టం.. గంగుల


రోడ్ షోలో ప్రసంగిస్తున్న వైఎస్ఆర్సిపి అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** భూకబ్జాలు, బలవంతపు రిజిస్ట్రేషన్లు, జరగకుండా ఉండేందుకు కేంద్రంలో ఉండే బిజెపి ప్రభుత్వం భూ హక్కు చట్టం ప్రవేశపెట్టిందని ఆళ్లగడ్డ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. శనివారం మద్దూరు గ్రామంలో ఎన్నికల రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఆరు నెలల క్రితం భూ హక్కు చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, తెలియకుండా ప్రజలకు వివరించి చెప్తే వినే వారు ఎవరూ లేరన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటనలో భాగంగా భూహక్కు చట్టం గురించి సభలో మాట్లాడితే చంద్రబాబు నాయుడు ఎందుకు నోరు మెదపలేదని ఆయన అన్నారు. ఈ భూ హక్కు చట్టం గురించి తెదేపా నాయకులు అర్థరహితంగా మాట్లాడుతున్నారన్నారు. వారి ప్రలోభాలకు లొంగకుండా నీతి,నిజాయితీ నిబద్ధతగల ఉండే నాయకుడిని ఎన్నుకుంటే అభివృద్ధి మరింత జరుగుతుందన్నారు. మా కుటుంబం పాలనలో ఉన్నప్పుడు, నేను అభివృద్ధి చేశాను కాబట్టే ఓట్లు అడిగేందుకు మీ ముందుకు వచ్చాను అన్నారు. మద్దూరు గ్రామంలో 17కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు, దాదాపు రెండు కోట్లతో సంక్షేమ పథకాలు సిసి రోడ్లు డ్రైనేజీలు తో పాటు 198 ఇళ్ల పట్టాలను ఇవ్వడం జరిగిందన్నారు. కావున ప్రత్యర్థులు ప్రలోభాలకు లొంగకుండా అభివృద్ధిపరిచే నాయకులకు మద్దతు పలకాలన్నారు. ప్రచారంలో చివరి రోజున మద్దూరు గ్రామానికి రావడం జరిగింది అన్నారు. 2019లో ఆదరించిన రీతిగానే 24 ఎన్నికల్లో గుర్తుండిపోయేలా మద్దతు నివ్వాలని కోరారు. ఈ ప్రచారంలో ఎంపీపీ వీరభద్రుడు, సింగిల్ విండో అధ్యక్షులు దస్తగిరి, వైసిపి రాష్ట్ర సేవల ప్రధాన కార్యదర్శి చుండూరు వెంకటరమణ, సాల్మను షరీఫ్, ఎంపీటీసీ బేబమ్మ ,జమాల్, బ్రాహ్మణపల్లి శ్రీనివాస్ రెడ్డి, కందుల వెంకట్రాంరెడ్డి, లక్ష్మీనారాయణ చిన్న దస్తగిరి, శివ, పెద్ద రాముడు, మనోహర్ రెడ్డి, రమణారెడ్డి వెలుగోటి వెంకటరామిరెడ్డి ముడియం చిన్ననాయుడు, ఏసన్న, ఒలిసా గారి రఫీ, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశీస్సులతో నాదే 'బివి'జయం



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** 'ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలందరి ఆశీస్సులతో ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తాను. గెలిచాక చంద్రబాబునాయుడు సహకారంతో ఎమ్మిగనూరును అన్ని విభా గాలలో అభివృద్ధి చేసి తీరుతాను' అని ఎన్డీఏ కూటమి టిడిపి అభ్యర్థి డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పలు వార్డులలో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి చివరి రోజు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో ప్రజలను ఉద్దేశించి బీవీ ప్రసంగించారు. ఎన్నో ఏళ్లుగా ఏమాత్రం అభివృద్ధికి నోచుకోని, దిక్కు దివానం లేని ఎమ్మిగనూరు ప్రాంతం కోసం గతంలో మా తండ్రి దివంగత మాజీమంత్రి బీవీ మోహన్‌రెడ్డి ఎంత కష్టపడ్డారో ఎమ్మిగనూరు ప్రజలకు బాగా తెలుసు అన్నారు. నాకు అమ్మ లేదు.. నాన్న లేడు.. అన్న లేడు.. తమ్ముడు లేడు.. నాకు భార్య, ఒక పాప తప్ప తనకు ఎవ్వరూ లేరు. అయితే ఎమ్మిగనూరు ప్రజలే తనకు నిజమైన బంధువులు, ఆప్తులు' అంటూ జయనాగేశ్వరరెడ్డి తన భావోద్వేగాన్ని ప్రజలతో పంచుకున్నారు. నాగుండెల్లో ఎమ్మిగనూరు ఉంటుంది..ఎమ్మిగనూరు ప్రజల్లో బీవీ జయనాగేశ్వరరెడ్డి ఎల్లప్పుడూ ఉంటాడు అని ఎమోషనల్ అవుతూ ముందుకు సాగారు. ప్రతి గ్రామం, వాడలను సైతం తిరగడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలన్నీ గ్రహించినట్లు ఆయన చెప్పుకున్నారు. ముఖ్యంగా ఎమ్మిగనూరు అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధిపై తనకంటూ ఒక అవగాహన, లక్ష్యం ఉందని పేర్కొన్నారు. ప్రధానంగా ఎమ్మిగనూరు ప్రాంతానికి టెక్స్ టైల్ పార్క్ పరిశ్రమ,రైతుల సాగునీటి కోసం ఆర్డీఎస్ ప్రాజెక్టు నిర్మాణం, పట్టణ ప్రజల దాహార్తిని తీర్చడం కోసం 24 గంటలపాటు త్రాగునీటి వసతి, అదేవిధంగా కర్నూలు టు మంత్రాలయం వయా ఎమ్మిగనూరుకు రైల్వేలైన్ ప్రాజెక్టులను సాధించడమే తన ఏకైక లక్ష్యమని ప్రజలకు బీవీ హామీ ఇస్తున్నారు. అదేవిధంగా టిడిపి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను వాడవాడలా ఆయన ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.వైసీపీ వాళ్లు అరచేతిలో వైకుంఠం చూపించి మళ్లీ మిమ్మల్ని మోసం చేస్తారు. అలాంటి వాళ్ల మాటలను నమ్మి మరోసారి మోసపోవద్దనిసూచించారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీవీ జయనాగేశ్వరరెడ్డి ప్రజలను కోరారు. బీవీ ప్రచారానికి అడుగడుగునా జనం నీరాజనాలు పట్టారు. విక్టరీ సింబల్ చూపిస్తూ పెద్ద ఎత్తున ప్రజలు, స్థానికులు బీవీకి జయనాగేశ్వరరెడ్డికి మద్దతు పలికారు.

## కొలిమిగుండ్ల మండల అభివృద్ధికి కృషి చేస్తాం

**– టీడీపీ సీనియర్ నాయకులు ఇటిక్యాల బాలిరెడ్డి – టీడీపీకి భారీ మెజార్టీ తెస్తాం**

**– బీసీ జనార్ధన్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తాం**


సమావేశంలో మాట్లాడుతున్న బాలిరెడ్డి

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** అభివృద్ధిలో వెనుకబడి ఉన్న కొలిమిగుండ్ల మండలాన్ని బీసీ జనార్ధన్ రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించగానే అంచెలంచెలుగా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మండల సీనియర్ టీడీపీ నాయకులు ఇటిక్యాల ఓబుల్ రెడ్డి గారి బాలిరెడ్డి అన్నారు. ఇటిక్యాలలో ఆయన నివాస గృహంలో శనివారం విలేకరుల సమావేశము టీడీపీ యువనేత ఓబుల్ రెడ్డి గారి శివప్రసాద రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన బాలిరెడ్డి మాట్లాడుతూ తాను 1986 సంవత్సరం నుండి అనగా 38 సంవత్సరాలుగా రాజకీయ అనుభవము కలిగి ఉన్నానన్నారు. రాజకీయంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నానని తెలిపారు. మొన్నటి వరకు ఎర్రబోతుల వెంకటరెడ్డి కనుసన్నల్లో కొలిమిగుండ్ల మండలం ఉండేదని ఆయన మరణాంతరం మండలం పట్టు సడలిందన్నారు. ప్రస్తుతము కొలిమిగుండ్ల మండలం ప్రముఖ నాయకులు టీడీపీలో చేరటంతో బలం పుంచుకొని టీడీపీకి కంచుకోటగా మారిందని తెలిపారు.మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన బీసీ జనార్ధన్ రెడ్డిని అఖండ మెజార్టీతో విజయం సాధిస్తున్నారని జోస్యం చెప్పారు. బీసీ జనార్ధన్ రెడ్డి ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం కొలిమిగుండ్ల మండలాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. సిమెంట్ కంపెనీలలో ఉన్న సిఎస్ఆర్ నిధుల నుండి కేటాయింపులు చేయించి గ్రామాల అభివృద్ధి చేస్తామన్నారు. జి.ఎన్.ఎస్.ఎస్ కాలువ ద్వార కొలిమిగుండ్ల మండలములో సాగు, త్రాగు నీటి కొరకు అన్ని చెరువులకు నీరు విడుదల చేయిస్తామన్నారు. సాగుకు, త్రాగు నీటి అవసరాల కొరకు అన్ని చెరువులకు నీరు విడుదల చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల సంఘం

## నిబంధనలను పాటించండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**పోలింగ్‌కు ముందు 48 గంటల నుంచి ఎన్నికలు ముగిసే వరకు కీలకమైన సమయమని పోలింగ్ ఏర్పాట్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నోడల్ అధికారులు పర్యవేక్షించుకోవాలన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ఎఫ్ఎస్,టివిఎస్టీ బృందాలు చురుకుగా పనిచేసి నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రాత్రివేళల్లో ప్రత్యేక నిఘాపెట్టి సి.విజిల్, 1950 ద్వారా వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలన్నారు. పోలింగ్ కేంద్రాల సమీప ప్రాంతాల్లో రాజకీయ పార్టీలు ఎలాంటతి ప్రచార కార్యక్రమాలు చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరెండు గంటలకు పోలింగ్ పర్సంటేజ్‌ను కలెక్ట్ చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కమ్యూనికేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి: టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ ప్రజలను కోరారు. శనివారం నగరంలోని 49వవార్డు పరిధిలోని ఈసీఎం కాంపౌండ్‌లో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర పేరుతో చివరిరోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలిసి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. 45ఏళ్లుగా కర్నూలు ప్రజలకు సేవ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత పదేళ్లుగా అధికారంలో లేకపోయినా ప్రజా సేవలోనే ఉన్నామని ఆయన చెప్పారు. కర్నూలును అభివృద్ధి చేయాలన్న తపన తనకుందన్నారు. కర్నూలులోని అన్ని ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొని 6గ్యారంటీలు తీసుకవచ్చినట్లు తెలిపారు. ఐదేళ్లలో ఈ ఆరు గ్యారంటీలు అమలు చేసి కర్నూలుకు 20ఏళ్ల అభివృద్ధిని అందిస్తానన్నారు. ప్రజలు తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఐదేళ్లలో వైసీపీ పాలనలో రాష్ట్ర సర్వనాశనమైందన్నారు. వైసీపీ అమలు చేసిన విధానాల వల్ల ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులు పడ్డాన్నారు. ఉద్యోగాలు లేక యువత జీవితాలు ప్రశ్నార్థమయ్యాయన్నారు. పెరిగిన ధరలతో ప్రజలు జీవనం సాగించలేని పరిస్థితి వచ్చిందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకవచ్చి ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక ల్యాండ్ టైలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తామన్నారు. తనను ఎమ్మెలేయగా గెలిపిస్తే కర్నూలుకు పరిశ్రమలు తీసుకవచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా తన పాలన ఉంటుందన్నారు. ప్రజలు ఇప్పుడు ఎదుర్కొంటున్న అన్ని ఇబ్బందులు తాను తీరుస్తానన్నారు. తన పాలన చూసి ప్రజలే మెచ్చుకునేలా చేస్తానని టీజీ భరత్ అన్నారు. అనంతరం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో పేపర్లు తగలబెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర, వార్డు ఇన్‌చార్జి విక్రమ్‌సింగ్, జనసేన నాయకులు పవన్, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీజీ భరత్

## పోలింగ్ ముగింపుకు 48 గంటల ముందు

# నిశ్శబ్ద సమయం పాటించాలి



**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** పోలింగ్ ముగింపుకు 48గంటల ముందు నిశ్శబ్ద సమయం పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ జి.సృజన తెలిపారు. శనివారం ఆమె విలేఖరులతో మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 11వతేదీ సాయంతర 6గంటల నుంచి సైలెన్స్ పీరియడ్‌ను పాటించాలని కలెక్టర్ తెలిపారు. కావునా ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఇతర రాజకీయ పార్టీల నాయకులు బహిరంగ సభలు, రోడ్‌షోలలో పాల్గొన కూడదని, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం నిలిపివేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే జిల్లాలో ఓటర్లు కాని రాజకీయ పార్టీ నాయకులు జిల్లాలో ఉండకూడదని కలెక్టర్ పేర్కొన్నారు.

**13రకాల గుర్తింపు పత్రాలతో ఓటు వేయవచ్చు:** ఎపిక్ కార్డులు లేని ఓటర్లు 13రకాల గుర్తింపు పత్రాలతో ఓటు వేయవచ్చని కలెక్టర్ జి.సృజన తెలిపారు. ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్‌కార్డు, జాబ్‌కార్డు, బ్యాంక్ పాస్‌పుస్తకం, హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, కార్మిక శాఖ స్మార్ట్‌కార్డు, పాస్‌పోర్టు, ఫోటో కలిగిన పెన్షన్ డ్యాకుమెంట్, సర్వీస్ ఐడీ కార్డు, అధికారిక గుర్తింపు కార్డు, యూనిక్ డీసేబిలిటీ ఐడీలలో ఏదైనా చూపించి ఓటు వేయవచ్చని తెలిపారు.

# నంద్యాల ఎమ్మెల్యే – అల్లు అర్జున్‌పై కేసు

## – అనుమతి లేకుండా జనసమీకరణ ప్రభావం

**నంద్యాల, మేజర్‌న్యూస్‌బ్యూరో :** నంద్యాల ఎమ్మెల్యే రవిచంద్రకిషోర్‌రెడ్డి, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మంచి స్నేహితులు. నంద్యాల నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవికి శుభాకాంక్షలు చెప్పేందుకు అల్లు అర్జున్ నంద్యాలకు వచ్చారు. ఆయన రాకకు సంబంధించి ఎటువంటి అనుమతి తీసుకోక పోవడం ఎమ్మెల్యే స్వగృహం వద్ద అభిమాన జనసమీకరణ జరగడంతో ఎన్నికల అధికారులు కేసు నమోదుకు ఆదేశాలు జారీ చేశారు. డిప్యూటి తహశీల్దార్ రామచంద్రరావు ఫిర్యాదు మేరకు అల్లు అర్జున్‌తోపాటు నంద్యాల ఎమ్మెల్యేపై కేసు నమోదు చేశారు. నంద్యాల టూ టౌన్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది.

## ల్యాండ్ టైటిలింగ్ జీవో కాపీలను

# తగులబెట్టిన బీసీ

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో పేదల పొలాలకు రక్షణ కరువైందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. శనివారంనాడు స్థానిక టీడీపీ కార్యాలయంలో వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జివొ కాపీలను తగులబెట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి ల్యాండ్ టైటిలింగ్ యాక్టు ద్వార మన పొలాలను లాక్కొవడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. యాజమాన్య హక్కుల వివాదాల పరిష్కారంలో సివిల్ కోర్టుల పాత్రను పూర్తిగా తొలగించడం రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన వొరిజినల్‌పట్టాలను యజమానులకు అందించకపోవడం, హైకోర్టులోనే అంతిమ పరిష్కారానికి చూపిన మార్గంతో సగటు రైతుకి న్యాయం దూరమవుతుందని కోర్టుకు వెళ్లాలన్నా సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలని ఇలాంటి అంశాలు చేర్చడం వల్ల రైతులకు పూర్తిగా నష్టం వాటిల్లుతుందన్నారు. ఈ చట్టంలో ప్రతిపాదించిన వ్యవస్థాగత ఏర్పాట్లకు సంబంధించి నియమాలు అధికార పార్టీ కనుసన్నల్లో నడుచుకునే అధికారులకు పూర్తి అధికారాలు సంక్రమింపజేసి తద్వార యాజమాన్య హక్కులను అతి సులువుగా అన్యాక్రాంతం చేసే విధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జీవో కాపీలను తగులబెడుతున్న దృశ్యం

# ఆలూరులో గెలుపు గుర్రం ఎవరు..?

- ఓటుకు నోటు పనిలో ఆయా పార్టీల కార్యకర్తలు
- ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికల్లో ఎవరు నోటు ఇస్తే వారికే మా ఓటు అంటున్న ఓటరు
- వైసిపి సంక్షేమ పథకాలు, జగనన్న అండతో ముందుకు దూసుకెళ్తున్న బుసినే విరుపాక్షి
- సూపర్‌సిక్స్ పథకాలు, వైసిపి వ్యతిరేక ఓటుపై ఆశలు పెట్టుకున్న వీరభద్రగౌడు
- ఏపికి ప్రత్యేకహోదా, రైతులకు 2లక్షల రుణమాఫీపై ధీమాగా ఉన్న ఆరకట్ల నవీన్‌కిషోర్

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** ఆలూరు నియోజకవర్గంలో శనివారంతో ఎన్నికల ప్రచారానికి తెరపడంతో ఆయా పార్టీల అభ్యర్థులు ఓటుకు నోటు పనిలో నిమగ్న మయ్యారు.నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ ప్రకటించి నప్పటి నుండి ఇప్పటివరకు పరిస్థితులను ఒక సారి పరిశీలిస్తే ఎన్నికల కోడ్ ప్రకటించిన వెంటనే ఆలూరు వైసిపి అభ్యర్థిగా బుసినే విరుపాక్షిని సిఎం వైఎస్ జగన్ ప్రకటించారు. ఎంపిగా మాజీ మంత్రి గుమ్మనూరు జయరాంను మొదట ప్రకటించగా ఆయన తనకు ఎంఎల్ఏ టికెట్ కావాలని పట్టుబట్టడంతో టికెట్ ఇవ్వకుండా జగన్ తిరస్కరించారు.గుమ్మనూరు టిడిపిలో చేరి గుంతకల్లు టికెట్ సంపాదించారు.వెంటనే వైసిపి కర్నూలు ఎంపి అభ్యర్థిగా మేయర్ బి.వై.రామయ్య పేరును అధిష్టాణం ప్రకటించింది. ఆయనకు ఇష్టం లేకపోయినా జగనన్నఅతనివైపు మొగ్గు చూపడంతో ఆయన వారి మాటలకు కట్టుబడి బరిలో నిలిచారు. అయితే ఎన్నికల కోడ్ ప్రకటించిన వెంటనే విరుపాక్షి పేరు ఆలూరు అభ్యర్థిగా ప్రకటించడం ఆయన గత రెండు నెలలుగా ఇంటింట ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో దాదాపు 150పైగా గ్రామాల్లో రెండు నెలల కాలంలో వారు ఇంటింట ప్రచారం ముగించారు. వైసిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు,జగనన్నఅండతో తనను గెలిపెంచాలని ఆలూరు నియోజకవర్గానికి తాగు, సాగునీరు, రోడ్లు, ఆసుపత్రులు అందిస్తానని చెప్పారు. నగరడోణ రిజర్వాయర్, వేదావతి పూర్తి చేసిందుకు జగనన్న అండతో కృషి చేస్తానని ఎక్కువ హామీలు ఇవ్వకుండా కేవలం అమలు చేసే వాటిని మాత్రమే ప్రజల్లోకి తీసుకెళ్లారు. గతంలో విరుపాక్షి ఆయా గ్రామాలలో దేవాలయాల నిర్మాణంకు, కమ్యూనిటి హాల్‌లకు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు అందించిన ఆర్థిక సహాయం ప్రజల్లోకి బలంగా వెల్లడంతో గుమ్మనూరు కుటుంబంపై నియోజకవర్గ ప్రజలకు ఉన్న వ్యతిరేకతను అస్త్రంగా చేసుకొని ప్రచారంలో ముందుకు నడిచారు. దీంతో ఆలూరు నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని అనుకుంటున్నట్లు తెలుస్తుంది. ఇక వైసిపి అభ్యర్థి బలాబలాలను లెక్కిస్తే వైఎస్ జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలు, గుమ్మనూరుపై ఉన్న వ్యతిరేకత, గతంలో టిడిపి హాయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వంటివి కలిసివచ్చినా వైసిపి నాయకులు కొందరు అత్యుత్సాహం చూపించడం ఆయన బలహీనతగా ఉంది.ఇది తగ్గించుకొని కసితో పార్టీకోసం పనిచేసేలా నాయకులు, కార్యకర్తల్లో కసిపెరిగితే గెలుపు నల్లేరు నడకే... ఇక ఆలూరు టిడిపి అభ్యర్థి వీరభద్రగౌడు విషయానికి వస్తే గతంలో 2014 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాంపై 1800 ఓట్లతో ఓడిపోయినా పార్టీ అధికారంలోకి రావడంతో ఇంచార్జిగా భాద్యతలు చేపట్టి ఎంఎల్‌ఏలతో సమానంగా పనులు దక్కించు కున్నారు. నాటి కమీషనర్ రామాంజినేయులు సహకారంతో కోటి రూపాయల రూర్బన్ నిధులు తీసుకువచ్చారు. జీన్స్ ఇతర పరిశ్రమలు తెచ్చినా అవికొద్ది మందికి మాత్రమే ఉపాధి కల్పించాయి. వేదావతి, నగరడోణ రిజర్వాయర్‌లకు భూమిపూజలు చేశారు. అయితే పార్టీలో సీనియర్‌లు కొందరు వేరే వర్గంగా ఉండడంతో వారిని కలుపుకొని పోవుటలో వెనక బడ్డారు.. యువగళంలో కప్పట్రాళ్ల బొజ్జమ్మ, వైకుంఠం మల్లికార్జునతో కలిసి నడిచిన వీరభద్రగౌడు ఆలూరు టిడిపి టికెట్ వీరభద్రగౌడుకు కేటాయించడంతో మిత్రులు శత్రువులయ్యారు.కప్పట్రాళ్ల బొజ్జమ్మ వైసిపి గూటికి చేరి సొంత గూటికి వచ్చినా వైకుంఠం మల్లికార్జున వైసిపిలో చేరారు. అయితే వైకుంఠం జ్యోతి అండగా నిలబడడానికి వచ్చినా వారితో అంటి ముట్టినట్లుగా ఉన్నారు. ఆలూరు టిడిపి గెలుపుపై ఒకసారి ఆలోచిస్తే2014లో వైసిపి,టిడిపి, కాంగ్రెస్ పార్టీలు పోటీ పడ్డారు.దాదాపు 25 వేల ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోట్ల సుజాతమ్మ రాష్ట్రంలో అత్యధిక ఓట్లు పొంది రెండో స్థానంలో నిలిచారు.దీంతో వైసిపి నుండి వారు 25 వేలకు పైగా ఓట్లు చీల్చడంతోనే వీరభద్రగౌడు 1800 ఓట్లతో ఓటమి చెందారని అలాగాక కాంగ్రెస్ బలహీన అభ్యర్థిని పెట్టి ఉంటే గుమ్మనూరుకు నాడు ఎక్కువ మెజారిటి వచ్చేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. దీంతో 2019లో వైసిపికి వచ్చిన 42 వేల మెజారిటిని తగ్గించాలంటే టిడిపి 30 వేల ఓట్లను అధికంగా సంపాదించాలి. ఆలూరులో స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి ప్రభజంనం చూపిస్తున్నా ఎంఎల్‌ఏ వరకు వచ్చేసరికి చతికిల పడుతుంది.ఈసారి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంతో కలిసివెళ్లడం వైసిపి వ్యతిరేక ఓటను సద్వినియోగం చేసుకొని ఉద్యోగ సంఘాలతో కలిసిసమావేశాలు ఏర్పాటు చేసుకుంటే గతంలో ఓడిపోయిన సానుభూతి అన్ని కలిసివస్తే వీరభద్రగౌడు గెలుపు సాద్యం కాకపోవచ్చు.వీరభద్రగౌడును అభ్యర్థిగా చివరి సమయంలో ప్రకటిచండం ఆరు మండలాల్లో ఉన్న సమయంలో రోజుకు 10 నుండి15 గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. సమయం తక్కువగా ఉండడంతో ప్రచారంలో కాస్త వెనుకబడ్డా ఈ అడ్డంకులను అధిగమిస్తే గౌడు విజయం సాదించవచ్చు.



బుసినే విరుపాక్షి



వీరభద్ర గౌడు



ఆరకట్ల నవీన్ కిషోర్

**రైతుల రుణమాఫి, ఏపికి ప్రత్యేక హోదాపై ఆశలు...**

ఏపిలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మునిగిపోయే దశలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూతురు వైఎస్‌షర్మిలరెడ్డి తాను తెలంగాణను వదలి ఏపిలో పిసిసి అద్యక్ష భాద్యతలు చేపట్టి మునిగిపోయిన నావను గట్టుకు తెచ్చినట్లు కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పోసింది.వైఎస్ షర్మిలకు తోడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏపిలో ప్రచారానికి వస్తారనుకొని చాలామంది ఎంఎల్‌ఏ అభ్యర్థులు ఆశపడ్డా అవేమి కుదరకపోవడం రేవంత్‌రెడ్డి పూర్తిగా తెలంగాణ లో దృష్టి పెట్టడం కనీసం ఢిల్లీ పెద్దలు ఖర్గే, రాహుల్, ప్రియాకం లాంటి వారు కూడా ఏపిలో అడుగు పెట్టకపోవడంతో కాంగ్రెస్‌పార్టీ గెలుపుపై ఆశలు వదులుకున్నా లోకల్‌గా కొంతమంది నాయకులు బలాబలాలను బట్టి గట్టిపోటీ ఇస్తుందనడంలో అతిశయోక్తి లేదు. ఆలూరు కాంగ్రెస్ అభ్యర్థి ఆరకట్ల నవీన్ కిషోర్ బిజెపి నుండి కాంగ్రెస్‌లోకి వచ్చి నామినేషన్ వేసేసమయంలో టికెట్ ప్రకటించడంతో సమయం తక్కువ రావడం కాస్త సమయంలో ప్రచారం మమ్మరం గా చేయడంతో వారు రెండు పార్టీలకు గట్టి పోటీ ఇస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కిషోర్ ఎక్కువగా వామపక్ష నాయకులతో కలిసి బిసి,ఎస్సీ,ముస్లిం ఓట్లను నమ్ముకొని ప్రచారం చేస్తున్నారు.ఇక బిసివై పార్టీ అభ్యర్థి నామినేషన్ వేసినప్పటినుండి ఆలూరువైపు చూడలేదు. ఆయనకు ఆరోగ్యం సహకరించడంలే దని అనుచరులు తెలిపారు.ఇక జైభారత్ పార్టీ అభ్యర్థి తనదైన శైలిలో గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఏది ఏమైనా ఆలూరు నియోజకవర్గం 2024 గెలుపుగుర్రం ఎవరో 13వతేది సోమవారం పోలింగ్‌లో ఈవిఎంలలో ఆయా పార్టీ నాయకులు భవితవ్యం తేలనుంది.అయితే ఆలూరు నియోజకవర్గ ఓటరు ఐదేళ్లకొకసారి వచ్చే ఎన్నికల్లో నోటుకు ఓటు అనే నాదంతో ఓటరు ధైర్యంగా ఉన్నారు. ఎవరు గెలిచినా తమకు వచ్చేది ఏమిలేదని ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తల జేబులు నింపుకోవడానికే సరిపోతుందని ప్రజలు అంటున్నారు. టిడిపి వస్తే నీరు.. చెట్టు లాంటి పథకాలతో నాయకుల జేబులు నింపుతుందని వైసిపి వస్తే సంక్షేమ పథకాలను,ఇంటి స్థలాలలో కమీషన్లు అందించడానికి సరిపోతుందని అందుకే నోటుకు ఓటు ఎవరు ఇస్తే ఓటరు వారివైపు మొగ్గు చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.